RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 15 ఆగస్ట్ 2025 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:64



ప్రజాబలం

15 ఆగస్ట్ 2025 శుక్రవారం

# భారత జాతీయ పతాక తయారీ, నిబంధనలు

భారత జాతీయ పతాకం, దీర్ఘ చతురస్రాకారంలో కాషాయం, తెలుపు, పచ్చ రంగులు సమ నిష్పత్తిలో త్రివర్ణంగా ఉంటూ మధ్యలో 24 ఆకులు కలిగిన నేవీ బ్లూ రంగులో ఉండే చక్రమైన అశోక చక్రంతో ఉంటుంది. 1947 జూలై 22న భారత రాజ్యాంగ పరిషత్ సమావేశంలో ప్రస్తుతం ఉన్న రూపంలో ఆమోదం పొంది, 1947 ఆగస్టు 15న భారత డొమినియన్‌కు అధికారిక పతాకంగా ఆమోదం పొందింది. తర్వాత క్రమేపీ భారత గణతంత్రానికి అధికారిక పతాకంగా స్వీకరించారు. 1951లో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బి.ఐ.ఎస్.) జాతీయ పతాకానికి కొన్ని నిర్దేశకాలను రూపొందించింది. ఈ నిర్దేశకాలను మన దేశంలో అమల్లోకి వచ్చిన మెట్రిక్ మానానికి సరిపోయేటట్లు 1964లో ఒకసారి, 1968 ఆగష్టు 17న మరొక సారి సవరించారు. పతాక పరిమాణం, రంగులు, వాడే బట్టకు వర్తించే ఈ నిర్దేశకాలు చాలా కచ్చితమైనవి. పతాకం తయారీలో ఖాదీ లేక చేనేత వస్త్రాన్ని మాత్రమే వాడాలి. ఖాదీలో నూలు, పట్టు, ఉన్ని బట్టలను మాత్రమే వాడుతారు. జెండాలో రెండు రకాల ఖాదీని వాడుతారు: జెండా రూపానికి ఖాదీ-బంటింగ్, జెండాను కట్టకు తగిలించడానికి అవసరమయ్యే బట్టకు ఖాదీ-డక్. ఖాదీ-డక్ ప్రత్యేకమైన ఎవఅస్త్రవ (పసుపు పచ్చ-బ్రౌన్ కలిసిన రంగు) రంగులో ఉంటుంది. సాంప్రదాయిక నేతలో రెండు పోగులను వాడేచోట ఖాదీ-డక్ లో మూడు పోగులను వాడుతారు. ఇది చాలా అరుదైన నేత. దేశం మొత్తమ్మీద ఈ రకమైన నేతపని తెలిసినవాళ్ళు పదిమంది కంటే ఎక్కువ లేరు. ఇంకా చదరపు సెంటీ మీటరుకు కచ్చితంగా 150 పోగులు ఉండాలని, కుట్టుకు నాలుగు పోగులు ఉండాలని, ఒక చదరపు అడుగు గుడ్డ కచ్చితంగా 205 గ్రాములుండాలని నిర్దేశకాలు ఊన్నాయి.జాతీయపతాకాలను ఉత్పత్తిచేయడానికి అవసరమైన ఖాదీ బట్ట ఉత్తర కర్ణాటకలోని ధార్వాడ్, బాగల్కోట్ జిల్లాల్లోని రెండు చేనేత యూనిట్ల నుంచి వస్తుంది. ప్రస్తుతం దేశంలో జాతీయ పతాకాలను తయారు చేయడానికి ప్రభుత్వ అనుమతి గల ఒకే ఒక్క సంస్థ హుబ్లీలో ఉంది. జాతీయ పతాకాలను ఉత్పత్తి చేయడానికి అనుమతి ఇచ్చే అధికారం ఖాదీ డెవలప్‌మెంట్ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ కు ఉన్నప్పటికీ ఆ అనుమతిని రద్దు చేసే అధికారం బి.ఐ.ఎస్.కు ఉంది. నేసిన బట్టను పరీక్ష నిమిత్తం బి.ఐ.ఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్)కు పంపిస్తారు. తిరిగొచ్చిన తర్వాత బ్లీచింగు చేసి రంగులద్దీ, మధ్యలో అశోకచక్రాన్ని స్క్రీన్ ప్రింటింగు గానీ, స్టెన్సిల్ గానీ, ఎంబ్రాయిడరీ గానీ చేస్తారు. చక్రం రెండు వైపులా ఒకేచోట స్పష్టంగా కనిపించాలి. జెండాపై వేసిన రంగులను బి.ఐ.ఎస్. పరీక్షించిన తర్వాతే పతాకాలను అమ్మటానికి అనుమతిస్తారు.మన దేశంలో ప్రతి సంవత్సరం దాదాపు నాలుగు కోట్ల జెండాలు అమ్ముడు పోతాయి. దేశంలోనే అతిపెద్ద పతాకం (6.3 ఐ 4.2 మీ) మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యాలయమైన మంత్రాలయ భవనం మీద ఎగురుతుంది. 2002కు ముందు జాతీయ సెలవు దినాల్లో తప్ప మిగతా సమయాల్లో జాతీయ పతాకాన్ని ప్రజలు ఎగరేయడానికి అనుమతించేవారు కాదు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఉన్నతాధికారులకు మాత్రమే ఆ అధికారముండేది. ఈ నిబంధనను తొలగించాలని కోరుతూ నవీన్ జిందాల్ అనే పారిశ్రామికవేత్త ఢిల్లీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేశాడు. జిందాల్ తన కార్యాలయ భవంతి మీద జాతీయ పతాకాన్ని ఎగురవేయగా అధికారులు దాన్ని స్వాధీనం చేసుకుని, ఆయన్ను ప్రాసిక్యూట్ చేస్తామని తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా జాతీయ పతాకాన్ని ఎగరేయడం పౌరుడిగా తన హక్కని, దేశం పట్ల తన ప్రేమను ప్రకటించుకునే మార్గమని జిందాల్ వాదించాడు. ఆ కేసు సుప్రీమ్ కోర్టుకు వెళ్ళింది. సుప్రీమ్‌కోర్టు ఈ విషయాన్ని పరిశీలించడానికి ఒక కమిటీని వేయమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. కేంద్ర మంత్రిమండలి పతాకం గౌరవానికి భంగం కలగని రీతిలో ఎవరైనా జాతీయ పతాకాన్ని ఎగరేయవచ్చని అనుమతిస్తూ జాతీయపతాక నియమావళిని సవరించింది.

భారత జెండా కోడ్, జాతీయ చిహ్నాలకు సంబంధించిన ఇతర చట్టాలు జెండా వాడుకకు వర్తిస్తాయి. మొదట్లో ఈ కోడ్ భారత స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం వంటి జాతీయ దినోత్సవాల సందర్భంగా తప్ప మిగతా రోజుల్లో సాధారణ పౌరులు జెండాను వాడడం నిషేధించింది. 2002లో నవీన్ జిందాల్ అభ్యర్థన పరిశీలిస్తూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సాధారణ పౌరులు జెండాను వాడుకునేందుకు వీలుగా కోడ్‌ను సవరించమని భారత ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దాన్ని అనుసరించి భారతీయ కేంద్ర మంత్రివర్గం కోడ్‌ను పరిమితంగా వాడేందుకు సాధారణ పౌరులకు వీలునిస్తూ సవరించింది. 2005లో మరోసారి కోడ్‌ను సవరించి కొన్ని రకాల దుస్తుల మీద ఉపయోగించడం సహా మరికొన్ని అదనపు వాడుకలను అనుమతించారు. జెండాను ఎగురవేయడం, ఇతర జాతీయ, సాధారణ జెండాలతో కలిపి భారత జాతీయ పతాకాన్ని వాడేప్పుడు అనుసరించాల్సిన విధానాలకు ఆ కోడ్ వర్తిస్తుంది. ఈ సవరణ 2002 జనవరి 26 న అమల్లోకి వచ్చింది. జాతీయపతాక నియమావళి అనేది చట్టం కానప్పటికీ, ఆ నియమావళి లోని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సుప్రీమ్‌కోర్టు యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ నవీన్ జిందాల్ కేసులో పేర్కొంది. జాతీయ పతాకాన్ని ఎగరేసే హక్కు సంపూర్ణ హక్కు కాదు. పరిమితులతో కూడిన హక్కు. దీన్ని భారతరాజ్యాంగంలోని 51ఎ ఆర్టికల్ లోని ప్రాథమిక విధులతో కలిపి అన్వయించ వలసి ఉంటుంది. వాస్తవంగా జెండా రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 కూడా యూనిఫారాలు, బట్టలు, ఇతర వస్త్రాలపై జెండా వినియోగాన్ని ఒప్పుకోదు. జూలై 2005 లో, భారతదేశం ప్రభుత్వం కొన్ని రకాల వినియోగాన్ని అనుమతించటానికి సవరించారు. సవరించిన కోడ్ ప్రకారంలో దుస్తులలో జెండా వాడుక నిషేధిస్తుంది. పిల్లో కవర్స్, చేతి రుమాలు లేదా ఇతర వస్త్రాలు పై ఎంబ్రాయిడరీ డిజైన్స్ నిషేధిస్తుంది. దెబ్బతిన్న జెండాలు లేదా పాడయి పోయిన జండాలు నాశనము చేయడానికి ఒక ప్రత్యేక పద్ధతి ఉంది. పాడయిన లేదా చిరిగి పోయిన జెండాలను పక్కన పడెయ్యటం లేదా అగౌరవంగా నాశనం చేయకూడదు. అలాంటి వాటిని కాల్చడము /తగులబెట్టడం లేదా భూమిలో పాతిపెట్టడం చేయాలి. లేదా జెండా గౌరవాన్ని కాపాడే మరే ఇతర పద్ధతి ద్వారా మాత్రమే వాటిని నాశనము చేయాలి.

# సింగరేణి అనుబంధ సంస్థ APHMEL

## ప్రపంచంతో పోటీపడాలి

## సంస్థ అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం

## విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



ప్రపంచంతో పోటీ పడే స్థాయికి APHMEL (ఆంధ్ర ప్రదేశ్ హెవీ మిషనరీ ఇంజనీరింగ్ లిమిటెడ్) ఎదగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ పట్టణానికి సమీపంలో ఉన్న ఇబ్రహీంపట్నంలోని సింగరేణి అనుబంధ సంస్థ APHMEL ను సింగరేణి సిఎండి బలరాం తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులతో తదుపరి మీడియాతో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా కొత్త పరిశ్రమల విడిభాగాలు తయారీ, పాత విడిభాగాలను మరమ్మతు చేసి సరఫరా చేస్తున్న ఇంజనీరింగ్ సంస్థలకు APHMEL కన్నా మించి మిషనరీ, మానవ వనరులు లేవని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సంస్థలో పనిచేసే అధికారులు, కార్మికులకు కావాల్సింది ఒక నిబద్ధత, ప్రపంచంతో పోటీ పడగలం అన్న ఆలోచన, ఉన్న వ్యవస్థను సక్రమంగా వాడుకోవడం ఎలా అన్న తపన ఉంటే చాలని, మనం కూడా ప్రపంచంతో పోటీ పడగలమని డిప్యూటీ సీఎం భరోసా కల్పించారు. ఈ సంస్థను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు త్వరలోనే ఒక కన్సల్టెన్సీ ని నియమిస్తాం వారు స్థానిక పరిస్థితులను అధ్యయనం చేసి నివేదిక ఇస్తారని తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా ఏ తరహాలో ముందుకు పోవాలో ఆలోచన చేసి నిర్ణయం తీసుకుంటాం అన్నారు. అధికారులు, సిబ్బంది ఎంత బాగా పనిచేస్తే అంత బాగా లాభాలు సాధిస్తాం, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయి, రాష్ట్రాల ప్రగతికి దోహదపడవచ్చు అని తెలిపారు. సంస్థను, ఉన్న మిషనరీని పరిశు భ్రంగా ఉంచాలి, యంత్రాలకు ఓవరాలింగ్ చేయాలి, రంగులు వేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

పనిచేసే సిబ్బంది తప్పకుండా భద్రతా చర్యలు పాటించాలని ఆదేశించారు. కార్మికుల శ్రమ, ఉన్నత ఆలోచనలతోనే ఈ పరిశ్రమ ముందుకు పోతుందని తెలిపారు. ఈ పరిశ్రమ సింగరేణి కాలరీస్ కు అవసరమైన కొత్త యంత్రాలు తయారు చేయడం, పాత యంత్రాల మరమ్మత్తు వరకే పరిమితం కాకుండా రాష్ట్రంలోనే కాదు, దేశానికి అవసరమైన ఆర్డర్స్ తీసుకొని BHEL మాదిరిగా APHMEL పనిచేస్తుందని, థర్మల్ పవర్ స్టేషన్స్ కు అవసరమైన యంత్రాలు, యంత్రాల మరమ్మత్తు చేస్తుందని, ఈ సంస్థను భవిష్యత్తులో ఏ విధంగా అభివృద్ధి చేయాలని ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు నేటి తరానికి స్ఫూరిగా నిలవాలి

## సినీ రచయిత, రాజ్యసభ సభ్యులు వి.విజయేంద్ర ప్రసాద్

## యువత భాగస్వామ్యంతోనే వికసిత్ భారత్

## ఆవిష్కరణల భారత్‌గా అవతరించినప్పుడే ప్రపంచంతో పోటీ

## హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ బి.జగదీశ్వర్ రావు పిలుపు

## సీబీసీ తెలుగు స్వాతంత్ర్య సమరయోధులపై సాలార్‌జంగ్ మ్యూజియంలో ఫోటో ప్రదర్శన ఆరంభం



హైదరాబాద్ (ఆగస్టు 14, 2025) : కేంద్ర సమచార, ప్రసార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఆధ్వర్యంలో తెలుగు స్వాతంత్ర్య సమరయోధులపై సాలార్ జంగ్ మ్యూజియం సెంట్రల్ హాల్ లో ఏర్పాటుచేసిన 5 రోజుల ఛాయాచిత్ర ప్రదర్శనను గురువారం ప్రముఖ సినీ రచయిత, రాజ్యసభ సభ్యులు వి.విజయేంద్ర ప్రసాద్, హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం(%ఖూ౧%) ఉపకులపతి ప్రొఫెసర్ బి.జగదీశ్వర్‌రావు పత్రికా సమాచార కార్యాలయం, సీబీసీ అదనపు డైరెక్టర్ జనరల్ శృతిపాటిల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో 1857 సిఫాయిల తిరుగుబాటు కాలం నాటి సమర యోధులతోపాటు కొమరం భీం, కాళోజీ నారాయణరావు, సంగం లక్ష్మీబాయమ్మ, ముఖ్దుం మొహినుద్దీన్, దాశరథి తదితర 40 మంది స్వాతంత్ర్య సమరయోధుల వివరాలతోపాటు జాతీయ పతాకం రూపొందిన తీరుపై వివరాలతో కూడిన చిత్రాలు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వి.విజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ నాటితరం చేసిన అమూల్యమైన త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. జాతీయపతాకం అంటే దేశ ప్రజలందరి భావోద్వేగం అన్నారు. ఇలాంటి ప్రదర్శనలు యువతకు మరింత చేరువ చేయాలని ఉపకులపతి ప్రొఫెసర్ జగదీశ్వర్‌రావు కోరారు. ఐదురోజుల ఛాయచిత్ర ప్రదర్శనను యువత సందర్శించాలని కోరారు.

ఛాయాచిత్ర ప్రదర్శన ఆరంభం అనంతరం పత్రికా సమాచార కార్యాలయం, సీబీసీ అదనపు సంచాలకులు శృతిపాటిల్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ఉపకులపతి ప్రొఫెసర్ జగదీశ్వర్‌రావు మాట్లాడుతూ నూతన తరం దేశ ఆర్థిక వ్యవస్థ, ఆవిష్కరణలలో క్రియాశీల భాగస్వామ్యంతోనే నిజమైన వికసిత్ భారత్ సాధ్యం అవుతుందని హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం(%ఖూ౧%) ఉపకులపతి ప్రొఫెసర్ బి.జగదీశ్వర్‌రావు పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అగ్రభాగాన నిలవాలంటే నూతన ఆవిష్కరణలు మరింత అవసరమని, నేటి యువత ఆ వైపుగా దృష్టి పెట్టాలని కోరారు. బ్రిటీష్ రాకపూర్వం భారతదేశం వాటా ప్రపంచ స్థూల ఉత్పత్తి(జీడీపీ)లో 16శాతంపైగా ఉంటే, ఆ తర్వాత బ్రిటీష్ వారి దోపిడీ కాలంలో ఒక్కశాతం కంటే తక్కువకు పడిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. స్వాతంత్ర్యం అనంతరం సంప్రదాయ ప్రజాస్వామ్య విలువలతో కూడిన పాలనలో ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెంది, ఇతర దేశాలకు ఆహార ఎగుమతులు చేస్తున్నప్పటికీ నిజమైన అభివృద్ధి ఇంకా సాధించలేకపోయామని చెప్పారు. ప్రపంచ జనాభాలో ప్రస్తుత దేశ జనాభా వాటా 17శాతం ఉంటే జీడీపీలో వాటా 4శాతం మాత్రమే ఉందన్నారు. నేటి యువత భాగస్వామ్యంతో ఆవిష్కరణలలో కూడా మనదేశ వాటా 20శాతం పెరగడంతోపాటు సాంకేతికత మరింత అభివృద్ధి సాధించి ప్రజలకు చేరువైనప్పుడే నిజమైన వికసిత్ భారత్ సాకారం అవుతుందని ఆయన ఉద్ఘాటించారు.


ఈ సందర్భంగా సీబీసీ హైదరాబాద్‌లోని వివిధ డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థులకు ఆపరేషన్ సిందూర్ - ఆత్మనిర్భర్ భారత్ అనే అంశం మీద వ్యాసరచన, కవిత్వం పోటీలు నిర్వహించింది. ఈ పోటీలలో విజేతలకు ఉపకులపతి ప్రొఫెసర్ జగదీశ్వర్‌రావు, రాజ్యసభ సభ్యులు వి.విజయేంద్ ప్రసాద్ బహుమతులు, సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సదస్సులో ప్రభుత్వ సిటీ డిగ్రీ కళాశాల, వివేక వర్ధిని డిగ్రీ కళాశాల విద్యార్థులు స్వాతంత్ర్య పోరాట యోధులపై కవితలు వినిపించగా వారిని వి.విజయేంద్ర ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సాలార్‌జంగ్ మ్యూజియం క్యూరేటర్ ఘన్‌శ్యామ్ కుసుమ్, సిబ్బంది రమణి, పీఐబీ ఉపసంచాలకులు డాక్టర్ మానస్ కృష్ణకాంత్, సీబీసీ ఉపసంచాలకులు కరీనా బి.తెంగమామ్, సహాయ సంచాలకులు జి.కోటేశ్వర్‌రావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన సింగర్ రాహుల్ సిప్లిగంజ్

ఇటీవల రాహుల్ సిప్లిగంజ్ కు రూ. కోటి నగదు ప్రోత్సాహకం అందించిన ప్రభుత్వం

ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన సింగర్ రాహుల్ సిప్లిగంజ్.



జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రముఖ కవి అందెశ్రీ

RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers



హైదరాబాద్ 15 ఆగస్ట్ 2025 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:64

## సింగూర్ డ్యాం భద్రత పై (ఎన్ డి ఎస్ ఏ) ఆందోళన

### తక్షణమే ఎలాంటి ఆలస్యం లేకుండా మరమ్మతులు చేపట్టాలని సూచించింది



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 14 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతి పెద్ద ప్రాజెక్టు అయిన, పుల్కల్ మండల పరిధిలో గల సింగూరు జలాశయం ప్రమాదంలో ఉందని, జాతీయ ఆనకట్ట భద్రత సంస్థ (ఎన్ డి ఎస్ ఏ) హెచ్చరించింది, ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రధాన ఇంజనీర్ (ఈ ఎన్ సి )కు లేఖ రాసింది, ఎలాంటి ఆలస్యం చేయకుండా తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సూచించింది, (ఎన్ డి ఎస్ ఏ ) నివేదిక ప్రకారం, రిజర్వాయర్ నీటి నిల్వ ప్రాంతంలో పలుచోట్ల మట్టికట్ట రివిట్మెంట్ దెబ్బతిన్నాయని, అదేవిధంగా పారాపేట్ గోడ, మరియు మట్టికట్ట పై భాగంలో, పగుళ్లు గుర్తించబడ్డాయి, ఈ లోపాలు ఇలాగే కొనసాగితే, జలాశయం భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని, అధికారులు స్పష్టం చేశారు, సింగూర్ డ్యాం కింద నిజాంసాగర్ మరియు మంజీరా జలాశయాలు ఉన్నందున, సింగూరు ప్రాజెక్టు రక్షణ అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, (ఎన్ డి ఎస్ ఎ) సదరన్ రీజియన్ డైరెక్టర్ పేర్కొన్నారు, డ్యాం పరిరక్షణకు అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని, (ఈ ఎస్ సి కి ) స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు, ఇదిలా ఉంటే సింగూరు జలాశయం నుండి, హైదరాబాద్ తో సహా పలు ప్రాంతాలకు తాగునీటి సరఫరా జరుగుతుందని, కాబట్టి ఈ మరమ్మత్తుల విషయంలో ప్రభుత్వమే కాకుండా, ప్రజలు కూడా అప్రమత్తంగాఉండాలనినిపుణులు సూచిస్తున్నారు..

## అమృత్ ఉద్యాన్, వేసవి వార్షికోత్సవాలు ఆగస్టు 16 నుండి సెప్టెంబర్ 14, వరకు

న్యూఢిల్లీ, ఆగస్ట్ 14ఆగస్టు 16 నుండి ప్రజల కోసం తెరవబడే అమృత్ ఉద్యానవనం యొక్క వేసవి వార్షికోత్సవాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం ప్రారంభించారు. ఈ సంవత్సరం, సందర్శకులు ప్రసిద్ధ తోటలో ఒక ప్రత్యేకమైన బాబ్లింగ్ బ్రూక్‌ను చూడగలరు. బాబ్లింగ్ బ్రూక్ వేసవి తోట కోసం ఒక కొత్త మరియు ప్రశాంతమైన రిసార్ట్, ఇక్కడ సున్నితమైన నీటి ప్రవాహం మరియు ఉత్సాహభరితమైన పచ్చదనం ప్రశాంత వాతావరణాన్ని సృష్టిస్తాయి.రాష్ట్రపతి భవన్‌లో జరిగిన అమృత్ ఉద్యాన్ సమ్మర్ యాన్యువల్ ఎడిషన్ 2025 ప్రారంభోత్సవానికి అధ్యక్షురాలు ద్రౌపది ముర్ము హాజరయ్యారు. అమృత్ ఉద్యాన్ వేసవి వార్షికోత్సవాలు ఆగస్టు 16 నుండి సెప్టెంబర్ 14, 2025 వరకు ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు ప్రజలకు తెరిచి ఉంటాయి" అని ఆమె కార్యాలయం %శ%లో ఒక పోస్ట్‌లో తెలిపింది. ఇది ఈవెంట్ యొక్క చిత్రాలను కూడా షేర్ చేసింది.శీతాకాల వార్షికోత్సవాల యొక్క దీర్ఘకాల సంప్రదాయంతో పాటు, వేసవి వార్షికోత్సవాలను మొదటిసారిగా 2023లో ప్రజలకు తెరిచారు. అమృత్ ఉద్యాన్ ర్యాంప్‌లు, దృష్టి లోపం ఉన్న వ్యక్తుల కోసం బ్రెయిలీలో ఇంద్రియ అనుభవం మరియు సమాచారాన్ని కలిగి ఉండటానికి ఒక కుండలో డిస్ప్లే ప్లాంట్‌తో ప్రత్యేకంగా రూపొందించిన స్టాండ్‌లతో కూడా వికలాంగులకు అనుకూలంగా మారింది.ఈసారి, తోట యొక్క ప్రకృతి దృశ్య మండలంలో క్యాస్కేడ్‌లతో కూడిన మెట్ల నీటి ప్రవాహం, శిల్పకళా చిమ్ములు, మెట్ల రాళ్ళు, ఎత్తైన ప్రతిబింబించే కొలనుతో పాటు రిఫ్లెక్సాలజీ మార్గాలతో కూడిన ప్రశాంతమైన మర్రి తోట, 'పంచతత్వ' ట్రైల్స్ మరియు అటవీ-ప్రేరేపిత వాతావరణంతో పాటు ప్రశాంతమైన ఫ్లూమెరియా తోట, గడ్డి దిబ్బలు మరియు ఆకర్షణీయమైన ఇంద్రియ అనుభవాలను అందించే మొక్కల పెంపకం ఉన్నాయి.

తోట బాటలో బాల్ వాటిక, హెర్బల్ గార్డెన్, బోన్సాయ్ గార్డెన్, సెంట్రల్ లాన్, లాంగ్ గార్డెన్ మరియు సర్క్యులర్ గార్డెన్ ఉంటాయి. అమృత్ ఉద్యాన్ ప్రవేశం ఉచితం. సందర్శకులు తమ స్లాట్‌లను %ఞుంష్ట్రఞుజూఞఅఎష్టుఞుఞఅ.స్త్రశీఙ.ఱఅ%లో ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. వాక్-ఇన్ సందర్శకులు నార్త్ అవెన్యూ రోడ్డు సమీపంలో ఉన్న ఎంట్రీ గేట్ నంబర్ 35 వెలుపల ఉంచిన స్వీయ-సేవా కియోస్క్‌లను ఉపయోగించి నమోదు చేసుకోవచ్చు.తోటలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు తెరిచి ఉంటాయి, చివరి ప్రవేశం సాయంత్రం 5:15 గంటలకు ఉంటుంది. నిర్వహణ కోసం సోమవారాల్లో ఇది మూసివేయబడుతుంది. ప్రెసిడెంట్స్ ఎస్టేట్ 154 హెక్టార్లకు (380 ఎకరాలు) విస్తరించి ఉంది. వీటిలో, 139 హెక్టార్లలో 160 జాతులకు చెందిన 5,000 చెట్లు, పచ్చిక బయళ్ళు మరియు బహిరంగ ప్రదేశాలు ఉన్నాయి, అయితే 15 హెక్టార్లలో భవనాలు మరియు రోడ్లు ఉన్నాయి.అమృత్ ఉద్యాన్ ప్రపంచంలోని అత్యంత అందమైన తోటలలో ఒకటి. రాష్ట్రపతి భవన్ వాస్తుశిల్పానికి ఒక కళాఖండం అయితే, 15 ఎకరాల అమృత్ ఉద్యాన్ దాని ఆత్మగా పరిగణించబడుతుందని అధికారులు తెలిపారు.

దీని అందం దాని రూపకల్పన మరియు చెట్లు, పొదలు మరియు కాలానుగుణ పువ్వులతో కూడిన దాని వృక్షజాలంలో ఉంది. అమృత్ ఉద్యాన్ తోటలలో వివిధ స్థాయిలలో నీటి కాలువలు మరియు టెర్రస్‌ల రూపంలో తోట కళ యొక్క అనేక అంశాలు ఉన్నాయి మరియు పుష్పించే పొదలు పూల పడకలు మరియు పచ్చిక బయళ్లతో కలిసిపోతాయని అధికారులు తెలిపారు.

రేఖాగణిత అలంకరణ మరియు నీటితో ఆట స్థానిక చెట్లు మరియు పొదలు, ఫౌంటైన్‌లు మరియు నీటి మార్గాలతో మిళితం చేయబడ్డాయి, అయితే చెరువులు చల్లదనం మరియు స్వచ్ఛత యొక్క భావాన్ని తెస్తాయని వారు చెప్పారు.అమృత్ ఉద్యాన్‌లో 42 కంటే ఎక్కువ రకాల వేసవి వార్షిక కాలానుగుణ పువ్వులు ఉన్నాయి. పిలా?న్ చెట్టు సమీపంలోని అమృత్ ఉద్యానవనాలలో పూల గడియారం ఒక కొత్త రకం తోట లక్షణం, ఇది ఒక ప్రత్యేకమైన పూల డిజైన్‌ను ప్రదర్శిస్తుంది, ఇక్కడ పువ్వులు వృత్తాకారంలో నాటబడతాయి మరియు అంచు చుట్టూ చిన్న అంచు మొక్కలు మరియు రంగు గులకరాళ్ళు ఉంటాయి అని అధికారులు తెలిపారు.ముఖ్యమైన జాతీయ సందర్భాలను గుర్తించడానికి మరియు సమాజ సహకారాన్ని గౌరవించడానికి, ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం నాడు అథ్లెట్లు మరియు క్రీడాకారులకు మరియు సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం నాడు ఉపాధ్యాయులకు అమృత్ ఉద్యానవనానికి ప్రత్యేక ప్రవేశం కల్పించబడుతుందని అధికారులు తెలిపారు.

## రాజీవ్ జ్యోతి కి గాంధీ భవన్ లో ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు..



**ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ ఆగస్టు 14 ప్రతి ఏటా శ్రీ పేరంబదూర్ నుంచి ఆగస్టు 20 రాజీవ్ గాంధీ జయంతి నాటికి ఢిల్లీకి చేరుకునే విదంగా చేపట్టే యాత్ర ఈ రోజు హైదరాబాద్ కు చేరుకుంది. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి సూచన మేరకు యాత్ర కు గాంధీ భవన్ లో ఘన స్వాగతం పలికారు. డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ , ఉపాధ్యక్షులు కుమార్ రావ్, నాంపల్లి ఇంచార్జ్ ఫిరోజ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి

### వరద సహాయక చర్యలకు జిల్లాకు రూ. కోటి మంజూరు

### ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక సీనియర్ అధికారులు

### సెలవుల్లో ఉన్న అధికారుల, సిబ్బంది వెనక్కు

### భారీ వర్షాలు, సహాయక చర్యలపై కలెక్టర్లు, ఎస్పీలతో రెవెన్యూ, విపత్తుల నిర్వహణాశాఖ మంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ :- రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ. గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి గురువారం నాడు సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గడచిన 24 గంటల్లో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాబోయే 24 గంటల్లో రెడ్ అలెర్ట్‌గా ఉన్నమెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లను అప్రమత్తం చేశారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలు విడుదల చేశామని అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు.

సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.

రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు.

ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యంగా హైదరాబాద్ నగరంతో పాటు జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

## మంత్రి శ్రీధర్ బాబు కు పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అభినందనలు..



**ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ ఆగస్టు 14 పీపుల్ ఇన్ ఏ ఐ జాబితాలో పరిశ్రమలు, ఐ.టి శాఖ మంత్రి శ్రీధర్ బాబు కు చోటు లభించడం పట్ల మహేష్ కుమార్ గౌడ్ అభినందనలు తెలిపారు. ఏ.ఐ విభాగంలో దేశంలో అత్యంత ప్రభావిత వ్యక్తులతో 100 మందిలో తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు చోటు లభించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని రంగాలలో అత్యంత ప్రతిభ కనబరుస్తూ ప్రజాపాలన సాగిస్తుందని అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఏ.ఐ రంగం దూసుకుపోతున్న క్రమంలో తెలంగాణలో ఏ.ఐ ఆధారిత కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ అనేక చర్యలు చేపడుతున్న మంత్రి శ్రీధర్ బాబు కు పీపుల్ ఇన్ ఏ.ఐ 2025 జాబితాలో చోటు లభించడం హర్షణీయం అన్నారు.

# బూత్ లెవెల్ ఏజెంట్స్ నియామకం కై డిప్యూటీ తాసిల్దార్ వివిధ పార్టీల నేతలకు విజ్ఞప్తి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గురువారం రోజున వేములవాడ అర్బన్ తహసిల్దార్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు డిప్యూటీ తాసిల్దార్ సురేష్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల నేతలతో బూత్ లెవల్ ఏజెంట్స్ నియామకంపై సమావేశం జరిపారు.

వేములవాడ నియోజకవర్గంలో గతంలో 262 పోలింగ్ బూతులు కలవని, అవసరం ఉన్నచోట మరో 28 పోలింగ్ బూతులను ప్రతిపాదించడం జరిగిందని, మొత్తం 290 బూతులు ఏర్పాటు కానున్నాయని, డిప్యూటీ తాసిల్దార్ కే. సురేష్ తెలిపారు.

వేములవాడ నియోజకవర్గంలోని 290 పోలింగ్ బూత్ లకు గుర్తింపు పొందిన ప్రతి రాజకీయ పార్టీ నుంచి ఒక్కొక్కరిని బూతు లెవెల్ ఏజెంట్ గా, నియమించుటకై వారి పేరు, అడ్రస్, ఓటర్ లిస్టులో సీరియల్ నెంబర్, పోలింగ్ బూత్ నెంబర్, ఇటీవల దిగిన పాస్ పోర్ట్ సైజు ఫోటోలను అందజేయాలని, వీరికి ట్రైనింగ్ ఇవ్వడం జరుగునని, వివిధ రాజకీయ పార్టీల నేతలను డిప్యూటీ తాసిల్దార్ కోరారు.

ఈ సమావేశంలో వి. నిత్యానందరావు కాంగ్రెస్ పార్టీ, పొలాస నరేందర్ బి ఆర్ ఎస్, పిన్నింటి హనుమాన్లు బిజెపి, చింతలకోటి రామస్వామి గౌడ్ టిడిపి, అబ్దుల్ రహీం సీనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుగా పెరుమళ్ళ పవన్ కుమార్ ముదిరాజ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా సంగారెడ్డి పట్టణానికి చెందిన పెరుమళ్ళ పవన్ కుమార్ ముదిరాజ్ నియమించినట్లు బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి పార్టీ కార్యాలయంలో ప్రకటించారు,పవన్ కుమార్ విద్యార్థి దశ నుండి ఆర్ఎస్ఎస్ ఏబీవీపీ కార్యకర్తగా 2002 నుండి బిజెపి బూత్ స్థాయి కార్యకర్తగా 2003 నుండి 2006 వరకు బీజేవైఎం పట్టణ కార్యదర్శిగా 2006 నుండి 2009 వరకు ప్రధాన కార్యదర్శి 2009 నుండి 2012 వరకు పట్టణ అధ్యక్షులుగా 2013 నుండి 2016 వరకు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షునిగా 2016 నుండి 2019 వరకు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా 2019 నుండి 2024 వరకు బీజేవైఎం జిల్లా అధ్యక్షునిగా 2024-25 బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధిగా పనిచేశారు, పార్టీ కోసం కష్టపడ్డందుకు పవన్ కుమార్ ని ఎన్నుకున్నారని పవన్ ఎంపీ రఘునందన్ రావు,ఎమ్మెల్సీ అంజిరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు,తన పట్ల నమ్మకం ఉంచి బాధ్యతలు అప్ప చెప్పినందుకు పార్టీ కోసం తన వంతు సహాయం చేస్తానని తెలిపారు.

## పైప్ లైన్ లీకేజీ తో పరేషాన్ అవుతున్న ప్రజలు
## ఇబ్బంది పడుతున్న వాహనదారులు, పాదాచారులు
## చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు




**వేములవాడ ఆగస్టు 15 (ప్రజాబలం దినపత్రిక)** ఆకాశగంగా పైప్ లైన్ లీకేజీ తో అటుగా రోడ్డుపై వెళ్లే వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టించుకోవాల్సిన మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారు. వివరాల్లోకి వెళితే వేములవాడ పట్టణంలోని భగవంతరావు నగర్ కు వెళ్లే మార్గంలో ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ ముందు ఏర్పాటుచేసిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి సంబంధించిన కమాన్ పైనుండి మున్సిపల్ కు సంబంధించిన ఆకాశగంగా పైపులైను వెళ్లే విధంగా మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేశారు. ఆకాశగంగా పైప్ లైన్ కు లీకేజీ ఏర్పడి, అటుగా వెళ్లే వాహనదారులు పాదాచారులపై నీరు పడుతుండడంతో, వాహనదారులు పాదాచారులు ఒకింత అసహనానికి గురవుతున్నారు. స్పందించాల్సిన మున్సిపల్ అధికారులు స్పందించకపోవడంతో నీరు వృధా కావడంతోపాటు, వాహనదారులు పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి పైప్ లైన్ కు ఏర్పడ్డ లీకేజీని అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రభుత్వ భూములు స్వచ్ఛందంగా అప్పగించాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితే సమక్షంలో 4 ఎకరాల 2 గుంటల ప్రభుత్వ భూమి అప్పగింత

**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగష్టు -14 (ప్రజాబలం ప్రతినిధి)**జిల్లాలో ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా అప్పగించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం లో ప్రభుత్వ భూమి ని ఓజ్జల లావణ్య %ఔ/గా% ఓజ్జల రాములు జిల్లా ఎస్పీ మహేష్ బీ గితే సమక్షంలో సరేండర్ చేశారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ సిరిసిల్ల మండలం సర్దాపూర్ గ్రామానికి చెందిన ఓజ్జల లావణ్య %ఔ/గా% ఓజ్జల రాములు సర్వే నెంబర్ 61/47లో గల 4 ఎకరాల 2 గుంటల ప్రభుత్వ భూమి కబ్జా చేసుకుని సాగు చేసుకుంటున్నాడని ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి నిర్ణయించారని కలెక్టర్ వివరించారు.

జిల్లాలో ఎవరైనా భూ ఆక్రమణలకు పాల్పడి ఉంటే సదురు భూమిని ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించాలని, ఈ భూములను పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తామని, పేద ప్రజలకు ఇంటి పట్టాల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు వినియోగిస్తామని కలెక్టర్ తెలిపారు.

# రవీంద్రనాథ్రెడ్డిపై టీటీడీ అధికారులు కేసు

తిరుమల, ఆగస్టు 14, కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత తిరుమలలో ప్రక్షాళన చేపట్టింది. వచ్చే భక్తులకు మాత్రమే కాదు, పవిత్రమైన తిరుమల కొండపై ఎవరైనా రాజకీయాలు ప్రసంగాలు చేస్తే కేసు నమోదు చేస్తామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు పదేపదే పలు ఇంటర్వ్యూల్లో చెప్పుకొచ్చారు. అయినా కొందరు వైసీపీ నేతల తీరు మారలేదు. రాజకీయాలను మాట్లాడేందుకు ప్రయత్నం చేస్తున్నారు.. చేశారు కూడా. తాజాగా ఆ లోవలోకి వచ్చారు జగన్ మేనమామ, వైసీపీ మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి. ఆదివారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనంలో స్వామిని దర్శించుకున్న తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. వైసీపీ హయాంలో నిత్యం నేతలు రాజకీయాలపై మాట్లాడేవారు. అక్కడ మాట్లాడితే తాము చెప్పాల్సిన మెసేజ్ సూటిగా ప్రజల్లోకి వెళ్తుందని కొందరు నేతల ఆలోచన. దీన్ని కూటమి ప్రభుత్వం ఏర్పడిన రాష్ట్రంలో వర్షాలు పడలేదని వ్యాఖ్యానించారు. అంతేకాదు సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేశారని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జగన్ సీఎం కావాలని స్వామిని ప్రార్థించినట్లు చెప్పుకొచ్చారు. మరో అడుగు ముందుకేసిన ఆయన పులివెందుల, ఒంటిమిట్టల జెడ్పీటీసీ సీట్లు మంగళవారం జరగనున్న ఉప ఎన్నికల్లో వైసీపీ విజయం సాధిస్తుందని మనసులోని మాట బయటపెట్టారు. అంతేకాదు కూటమి పాలన, ఆయా రాజకీయ పార్టీలపై కామెంట్స్ సైతం చేశారు. శ్రీవారి ఆలయం ఎదుట మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను టీటీడీ విజిలెన్స్ విభాగం పరిశీలిస్తోంది. నిబంధనల ఉల్లంఘనపై ఆయనపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది. నేడో రేపో కేసు నమోదు చేస్తారా? రాజకీయ నాయకులకు ఇలాంటివి సహజమేనని టీటీడీ అధికారులు సైలెంట్‌గా అనేది ఇప్పుడు చర్చ. అయితే వైసీపీ మాత్రం రవీంద్రనాథ్‌రెడ్డి అండగా ఉంటుంది. ఆయన అన్నవిషయంలో ఎలాంటి తప్పులేదని అంటున్నారు. కావాలనే వైసీపీ నేతలపై కేసులు నమోదు చేయాలని భావిస్తోందని అంటున్నారు. ఇదిలా ఉండగా గతంలో కొందరు వైసీపీ నేతలు చేసిన ఆగడాలు వెలుగులోకి వస్తున్నాయి. తిరుమలకు చెందిన వైసీపీ నాయకుడు భీమవరపు నాగరాజు రెడ్డి అలియాస్ మందల నాగరాజు రెడ్డి చేసిన అరాచకాలు వెలుగులోకి వస్తున్నాయి. తిరుమలలో మద్యం బాటిల్‌తో ఉండడం, అసెంబ్లీ ఎన్నికల సమయంలో తిరుమలలో పోలింగ్ బూత్ వద్ద వైసీపీ అభ్యర్థికి అనుకూలంగా ప్రచారం చేసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీనిపై తిరుమలకు చెందిన కొందరు అతనిపై జిల్లా పోలీసు కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. అతడి అరాచకాలపైనా తిరుమల టీటీడీ విజిలెన్స్ విభాగం పరిశీలన చేస్తోంది

# పొత్తుల లెక్కలు మారుతున్నాయా...

విశాఖపట్టణం, ఆగస్టు 14, ఏ రాజకీయ పార్టీల మధ్య అయినా పొత్తులు శాశ్వతం కాదు. లాభనష్టాలను వేసుకొని.. రాజకీయంగా కలిసివచ్చే అంశాలను పరిగణలోకి తీసుకొని మాత్రమే పొత్తులు కొనసాగుతాయి. తమ పార్టీకి.. పార్టీని నమ్ముకున్న నేతలకు న్యాయం జరిగితేనే ఆ పొత్తులకు అర్థం ఉంటుంది. అదే సమయంలో ఉమ్మడి శత్రువు బలంగా ఉన్నప్పుడు కూడా పొత్తు పదిలంగా ఉంటుంది. అయితే ఆ పొత్తు వల్ల ప్రయోజనాలు ఉంటేనే రాజకీయ పార్టీలు కలుస్తాయి. వికటిస్తాయంటే మాత్రం కఠిన నిర్ణయాలు తీసుకుంటాయి. అయితే ప్రస్తుతం ఏపీలో మూడు పార్టీల మధ్య గట్టి పొత్తు ఉంది. టిడిపి, జనసేన, బిజెపి పొత్తు కుదుర్చుకొని సూపర్ విక్టరీ సాధించాయి. అయితే వచ్చే ఎన్నికల నాటికి ఈ పొత్తు ఉంటుందా? అంటే మాత్రం ఉంటుంది అని ఆయా పార్టీలు చెబుతున్నాయి. కానీ ఒక్కోసారి పరిస్థితులు అనుకూలించకపోతే ఈ పొత్తులు విచ్ఛిన్నం కావడం ఖాయం. అయితే 2029 నాటి పరిస్థితులకు అనుగుణంగానే ఈ మూడు పార్టీల మధ్య పొత్తు కొనసాగే అవకాశం ఉంది.ఏపీలో స్థిరమైన ప్రభుత్వం కొనసాగుతుందని.. మరో 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం ఉంటేనే ప్రజలకు మంచి పాలన అందించగలమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెబుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డిని అధికారంలోకి రానివ్వనని హెచ్చరిస్తున్నారు. అయితే ఆయన సంకల్పంలో బలం ఉండవచ్చు కానీ.. పరిస్థితుల్లో మార్పులు వస్తే మాత్రం ఆయన నిర్ణయాలు మారే అవకాశం ఉంది. జనసేన శత శాతం విజయాన్ని సొంతం చేసుకుంది. 21 అసెంబ్లీ, రెండు పార్లమెంటు నియోజకవర్గం పోటీ చేసి అన్నిచోట్ల గెలుపొందింది. అయితే కేవలం 6% ఓటు బ్యాంకు ఉన్న జనసేన విజయం వెనుక తెలుగుదేశం పార్టీ ఓటు బ్యాంకు ఉందన్నది స్పష్టం. అయితే 100 స్ట్రైక్ రేటుతో జనసేనలో ఆత్మవిశ్వాసం పెరిగింది. అయితే అదంతా మా బలంతోనే నన్న వాదన టిడిపి నుంచి ఉంది. అయితే ఆ రెండు పక్షాల మధ్య వాదన పెరిగితే మాత్రం వివాదాలు చెలరేగే అవకాశం ఉంది.ఎవరు లేదన్నా.. తెలుగుదేశం పార్టీపై స్పష్టమైన పట్టు సాధించారు నారా లోకేష్. పూర్తిస్థాయిలో పట్టు బిగించారు కూడా. ఆయన చుట్టూ యువ బృందం పెరిగింది. భవిష్యత్తు వ్యూహరచనలో ఆ టీం ఉంది. తప్పకుండా వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి మాదిరిగా ఒంటరిగా బరిలో దిగుదామని ఒక వాదనను తెరపైకి ఎత్తిస్తోంది ఆ యువ టీం. టిడిపి బలమైన పార్టీ అని.. క్షేత్రస్థాయిలో మంచి బలం ఉందని.. 2024 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసినా విజయం సాధించి ఉండేదని నమ్మకంగా చెబుతోంది ఆ యువ బృందం. ఒకవేళ ఎన్నికల ముంగిట అదే నమ్మకం పెరిగితే మాత్రం అకస్మాత్తుగా టిడిపి ఒంటరి పోరుకు దిగే అవకాశం ఉంది.ప్రస్తుతం జాతీయస్థాయిలో బిజెపి ప్రత్యర్థి పార్టీలు దూకుడు పెంచుతున్నాయి. కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వానికి ఇప్పుడిప్పుడే మద్దతు పెరుగుతోంది. అయితే రాహుల్ గాంధీ ప్రభావం పెరిగితే మాత్రం.. మోడీ హవా తగ్గే అవకాశం ఉంది. తప్పకుండా అప్పుడు చంద్రబాబు పునరాలోచనలో పడతారు. చంద్రబాబు బిజెపితో పొత్తు రికార్డు చూస్తే ఒక్కోసారి ఒక్కోలా ఉంటుంది. 1999లో బిజెపితో పొత్తు పెట్టుకుని గెలిచారు. 2004లో పొత్తు పెట్టుకున్నా ఓడిపోయారు. 2014లో మరోసారి పొత్తు పెట్టుకుని అధికారంలోకి వచ్చారు. 2019లో పొత్తు కుదుర్చుకోలేదు. 2024లో మాత్రం పొత్తు పెట్టుకుని అధికారంలోకి వచ్చారు. బిజెపి విషయంలో ఒక్కటి నిజం. ఆ పార్టీ బలంగా ఉన్నప్పుడు పొత్తు పెట్టుకుంటేనే ఫలితముంటుంది. లేకుంటే ఆ పార్టీపై ఉన్న వ్యతిరేకత సైతం పనిచేస్తుంది. జాతీయస్థాయిలో బిజెపి పై వ్యతిరేకత ప్రారంభం అయితే.. యాంటీ సెంటిమెంట్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. తద్వారా వంటరి పోరాటానికి చంద్రబాబు జై కొట్టే అవకాశం ఉందిఒక్కోసారి పొత్తు అనేది వికటిస్తుంది. సీట్ల సర్దుబాటు తో పాటు నేతలందరినీ సంతృప్తి పరచకపోతే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయి. 2029 నాటికి నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది. మరో 50 సీట్లు అదనంగా పెరుగుతాయి. 225 స్థానాలు ఉంటాయి. అటువంటిప్పుడు కచ్చితంగా జనసేన 50 అసెంబ్లీ సీట్ల వరకు డిమాండ్ చేస్తుంది. బిజెపి సైతం తమ ప్రాతినిధ్యం పెంచుకోవాలని చూస్తుంది. అయితే ఆ రెండు పార్టీలకు సీట్లు కేటాయిస్తే టిడిపిలో ఆశావాహులు నిరాశకు గురి కావడం ఖాయం. పోనీ జనసేనకు సీట్లు తగ్గించి ఇస్తే.. ఆ పార్టీలో టికెట్ల కోసం చేరిన వైసీపీ నేతల పరిస్థితి ఏంటి? అంటే కలిసి ఉండి ఇబ్బంది పడడం కంటే.. వేరువేరుగా పోటీ చేసి.. గెలిచిన తర్వాత పొత్తు పెట్టుకుందామన్న ప్రతిపాదన కూడా వచ్చే అవకాశం ఉంది. అయితే ఎన్నికలకు ఇంకా సమయం ఉంది. ఏ పరిణామాలు చోటు చేసుకుంటాయో చూడాలి.

# జాతీయ రాజకీయాల్లోకి బాలయ్య



హైదరాబాద్, ఆగస్టు 14 ఏపీలో రాజకీయాలు ఆసక్తికర మలుపులు తిరుగుతున్నాయి. వచ్చే ఎన్నికల నాటికి అనేక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో చాలామంది ప్రముఖుల నియోజకవర్గాల మార్పు అనివార్యం అయ్యేలా ఉంది. ముఖ్యంగా నందమూరి బాలకృష్ణ నియోజకవర్గం మారుతారని ప్రచారం జరుగుతోంది. అవసరం అనుకుంటే తెలంగాణలో బాలకృష్ణ పోటీ చేస్తారని టాక్ నడుస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో నందమూరి బాలకృష్ణ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణ శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా బాలకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బాలయ్య బాబు హిందూపురం అడ్డా అంటూ కార్యకర్తలు నినాదాలు చేయగా.. ఒక్క హిందూపురం ఏంటయ్యా.. తెలంగాణ, ఏపీలో ఏ నియోజకవర్గం నుంచైనా గెలుస్తానంటూ బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ గుర్తింపు సాధించుకున్నారు నందమూరి బాలకృష్ణ. ఇప్పటివరకు 109 చిత్రాల్లో నటించారు. ఇంకా నటిస్తూనే ఉన్నారు. ఒకవైపు సినిమాల్లో ఉంటూనే రాజకీయ ప్రవేశం చేశారు. తెలుగుదేశం పార్టీలో కీలక భూమిక పోషిస్తున్నారు. 2014లో తొలిసారిగా హిందూపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2019 ఎన్నికల్లో సైతం రెండోసారి పోటీ చేసి గెలిచారు. జగన్ ప్రభంజనాన్ని తట్టుకుని ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2024 ఎన్నికల్లో మూడోసారి విజయం సాధించి ఫ్యాక్టరీ కొట్టారు నందమూరి బాలకృష్ణ. అయితే ఈసారి నందమూరి బాలకృష్ణ హిందూపురం ను విడిచిపెడతారని ప్రచారం నడుస్తోంది. ఆయన స్థానంలో భార్య వసుంధర హిందూపురం నుంచి పోటీకి దిగుతారని తెలుస్తోంది. అందుకు తగ్గట్టుగానే ఆమె తరచూ హిందూపురం నియోజకవర్గం లో పర్యటిస్తున్నారు.మరోవైపు నందమూరి బాలకృష్ణ జాతీయ రాజకీయాల వైపు చూస్తున్నారన్న ప్రచారం సాగుతోంది. మొన్న ఆ మధ్యన పార్లమెంట్ కార్యాలయం వద్ద హల్చల్ చేశారు. తెలుగుదేశం పార్టీ ఎంపీలతో కలిసి కేంద్ర పెద్దలను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తప్పకుండా పార్లమెంటుకు వస్తానని సంచలన ప్రకటన చేశారు. తద్వారా కేంద్ర రాజకీయాల్లోకి వస్తున్నట్లు సంకేతాలు ఇచ్చారు. ఇప్పుడు తాజాగా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి శంకుస్థాపనలో సైతం అదే తరహా వ్యాఖ్యలు చేశారు. దీంతో బాలకృష్ణ వచ్చే ఎన్నికల్లో హిందూపురం నియోజకవర్గానికి గుడ్ బై చెప్పడం ఖాయమన్న విశ్లేషణలు, వార్తలు వినిపిస్తున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## జూలూరు దగ్గర మూసి నది దాటొద్దు

యాదాద్రి:- పోచంపల్లి మండలం జూలూరు వద్ద భారీగా పెరిగిన మూసి ప్రవాహం లో లెవల్ వంతెన పై నుండి ప్రవహిస్తుంది. పోచంపల్లి - బీబీనగర్ మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. పోలీసులు వంతెనకు ఇరువైపులా భారీకేడ్లు ఏర్పాటు చేసారు. మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు జారీ చేసారు.

# 18 న రాజ్‌భవన్‌లో వికలంగులకు ఉచిత శస్త్రచికిత్స మరియు ఆరోగ్య శిబిరం



**ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ ఆగష్టు 14 గవర్నర్ శ్రీ గిష్ణు దేవ్ వర్మ మరియు వికలాంగులు మరియు సామాజిక సాధికారత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మార్గదర్శకత్వంలో రాజ్‌భవన్, డిసేబుల్ ఫౌండేషన్ ట్రస్ట్ మరియు రెడ్‌క్రాస్ సొసైటీ హైదరాబాద్ బ్రాంచ్ మరియు అగర్వాల్ సేవాదళ్ బద్రివిషెల్ పన్నాలాల్ పిట్టి ట్రస్ట్, మహావీర్ వికలంగ్ సహాయత సమితి, రామ్‌దేవ్ రావు హాస్పిటల్ ట్రస్ట్. 18.8.25న ఉదయం 8 గంటల నుండి సోమాజిగూడలోని సాంస్కృతిక భవన్ రాజ్‌భవన్‌లో ఉచిత శస్త్రచికిత్స మరియు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రొఫెసర్ డాక్టర్ విజయ్‌భాస్కర్ ఆర్గ్ చైర్మన్, ఎం బీమ్ రెడ్డి లు తెలిపారు చైర్మన్ ఐఆర్‌సిఎస్ హైదరాబాద్. డాక్టర్ కీర్తన నారి ఫౌండేషన్. డాక్టర్ కమలకర్ కె. శరద్ పిట్టి. జన జాగృతి.తెలంగాణ అంతటా వికలాంగులను డిసేబుల్ కార్పొరేషన్ తెలంగాణ ప్రభుత్వం సమీకరిస్తుంది. కృత్రిమ అవయవాలు కాలిపర్లు మరియు వికలాంగుల వైకల్యాల ఉచిత శస్త్రచికిత్స దిద్దుబాటు మరియు సాధారణ ఆరోగ్య శిబిరం. ఉచిత ఔషధం ఉచిత ప్రయోగశాల పరీక్షలు కంటి చెకప్ అద్దాలు అందించబడతాయి. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని వికలాంగులు ఉచిత ఆరోగ్య శిబిరానికి హాజరై సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.

# 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా ఘనంగా 'హర్ ఘర్ తిరంగా'

## నెక్లెస్ రోడ్ పై తిరంగా యాత్రను జెండా ఊపి ప్రారంభించిన రాంచందర్ రావు



**ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ ఆగస్టు 1479వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' జండా కార్యక్రం లో బాగంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్ పై తిరంగా యాత్రను బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు జెండా ఊపి ప్రారంభించారు.ఈ ర్యాలీలో జంట నగరాలకు చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివిధ కళాశాలల విద్యార్థులు, యువకులు, పౌరులు జాతీయ జెండాలను చేతబూని పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం, తిరంగా యాత్ర భారతదేశంలో ప్రతి పౌరుడి గుండెలో దేశభక్తిని నింపుతోంది.ప్రతి ఇంటి మీద జాతీయ పతాకం ఎగరేయడం ద్వారా దేశ ఐక్యత, గౌరవం, సమగ్రత, దేశభక్తిని నింపేలా గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఇదే నేపథ్యంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో చేపట్టిన తిరంగా ర్యాలీలో యువత, విద్యార్థులు, మహిళలు అందరూ పెద్ద ఎత్తున భాగస్వామ్యమయ్యారు.నరేంద్ర మోదీ గారి నేతృత్వంలో భారతదేశం సుపరిపాలనతో ముందుకు సాగుతోంది.భారతదేశం ప్రపంచంలో నాలుగో స్థానంలో ఆర్థిక శక్తిగా ఎదిగింది. రాబోయే రోజుల్లో సూపర్ పవర్‌గా అవతరిస్తుంది.దేశం అభివృద్ధి చెందాలంటే దేశభక్తి, జాతీయవాదం (నేషనలిజం) అవసరం. ఆ నేషనలిజం స్ఫూర్తిగా దేశ వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం చేపట్టడం జరిగింది.తెలంగాణలో 40 లక్షల ఇండ్లపై త్రివర్ణ పతాకం ఎగురవేసి దేశభక్తిని చాటడం జరుగుతోంది. రాబోయే తరాలకు ఈ స్ఫూర్తిని అందించాలి.నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు హైదరాబాద్‌తో పాటు దేశ వ్యాప్తంగా ప్రతి వీధిలో, ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురుతోంది. తిరంగా యాత్ర జరుగుతోంది.భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి వేలాది మంది పోరాటయోధులు, మహనీయుల త్యాగాలే కారణం. వారి త్యాగాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకం.మన దేశాన్ని విడగొట్టి మన దేశ సంపద దోచుకున్న పాకిస్థాన్ కు, ఆ రోజున మతం ఆధారంగా దేశాన్ని విడగొట్టిన బ్రిటిషర్లకు కాంగ్రెస్ పార్టీ సపోర్ట్ చేసింది.మరోసారి దేశ విభజనకు ప్రసక్తే ఉండకూడదు. ఆ సంకల్పంతో భారతదేశ ఐక్యతను, సమగ్రతను, సంస్కృతిని కాపాడేలా తిరంగా యాత్ర ద్వారా సంకల్పం తీసుకోవడం జరిగింది.

## పరిసరాల పరిశుభ్రతపై దృష్టి: కమిషనర్ లింగస్వామి



**ప్రజాబలం ప్రతినిది** యాదగిరిగుట్ట, ఆగస్టు 14 : వర్షాకాలం లిస్టులో పెట్టుకొని వందరోజుల ప్రణాళికలు భాగంగా పారిశుధ్యం పై కూడా ప్రధాన దృష్టి కేంద్రీకరించినట్లు యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్ లింగస్వామి తెలిపారు ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ లో వార్డ్ ఆఫీసర్ కవిత జవాన్ బూడిద కుమార్ తదితరులు మురికి ప్రదేశాలపై బ్లీచింగ్ పౌడర్ చల్లే కార్యక్రమం చేపట్టారు.

# దొంగ ఓట్లతో గెలవడం కూడా గెలుపేనా?



అమరావతి ఆగష్టు 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ : పులివెందుల ఎన్నికల్లో నిజమైన ఓటర్ ను అసలు పోలింగ్ బూత్ లోకే పోనివ్వలేదని వైసిపి మాజీ ఎంపి అవినాష్ రెడ్డి తెలిపారు. పులివెందులలో రిగ్గింగ్ జరిగిందని అన్నారు. పులివెందుల జెడ్ పిటిసి ఉప ఎన్నికలలో వైసిపి ఓటమి చెందిన సందర్భంగా అవినాష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. అసలు దీన్ని ఎలక్షన్ అంటారా? అని దొంగ ఓట్లతో గెలవడం కూడా గెలుపేనా? అని ప్రశ్నించారు. పోలీసులు, టిడిపి శ్రేణులు ఓటర్ల స్లిప్పులు లాక్కున్నారని విమర్శించారు. టిడిపికి గుణపాఠం చెప్పే రోజు వస్తుందని హెచ్చరించారు. దొంగ ఓట్లతో కాదని నిజమైన ఓట్లతో గెలుస్తాం అని అవినాష్ రెడ్డి అని టిడిపికి సవాల్ విసిరారు.పులివెందుల జెడ్ పిటిసి ఉప ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. వైసిపి అభ్యర్థిపై టిడిపి అభ్యర్థి 6052 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. టిడిపి అభ్యర్థి మారెడ్డి లతారెడ్డికి 6,735 ఓట్లురాగా వైసిపి అభ్యర్థి హేమంత్‌రెడ్డికి 683 ఓట్లు వచ్చాయి.

# ఇండియన్ పోలీస్ మెడల్ గా ఏఎస్ఐ మొహమ్మద్ మొయిజుద్దీన్



**మహబూబ్ నగర్ ప్రజాబలం ప్రతినిధి:**పాలమూరు, ఆగస్టు 1479వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వర్తిస్తున్న ఏ ఎస్ ఐ మొహమ్మద్ మొయిజుద్దీన్, పి సి నెంబర్ 565 ఇండియన్ పోలీస్ మెడల్ గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

మొహమ్మద్ మొయిజుద్దీన్ 1989 సంవత్సరంలో పోలీస్ కానిస్టేబుల్‌గా నియమితులై, అలంపూర్, తిమ్మాజిపేట్, జడ్చర్ల, పెద్దకొతపల్లి, కోస్గి పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు. 2012లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొంది డి సి ఆర్ బి లో, 2018లో ఏ ఎస్ ఐ గా పదోన్నతి పొంది సి సి ఎస్ మహబూబ్‌నగర్, హన్వాడ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ప్రస్తుతం కోయిలకొండ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు.

తన విశిష్ట సేవలకు గాను ఇప్పటివరకు నగదు రివార్డులు, 18 జి ఎస్ ఈ లు, 12 ప్రశంస పత్రాలు, 1 సేవా పతకం (2013), టీఎస్ ముఖ్యమంత్రి సర్వోన్నత పోలీస్ పతకం (2017), ఉత్తక పోలీస్ పతకం (2019) అందుకున్నారు.ఈ సందర్భంలో జిల్లా ఎస్పీ డి. జానకి, , మొహమ్మద్ మొయిజుద్దీన్ ని అభినందిస్తూ, "పోలీసు శాఖలో ఆయన చూపిన క్రమశిక్షణ, అంకితభావం, ప్రజా సేవ పట్ల నిబద్ధత ప్రశంసనీయం. ఈ పురస్కారం ఆయన కృషికి లభించిన గౌరవం" అని పేర్కొన్నారు

# అధికారులు 24 గంటలపాటు అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు :కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**ప్రజాబలం ప్రతినిధి** సూర్యాపేట, ఆగస్టు 14 జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసిన ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు సహాయక చర్యలు చేపట్టాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా ఎస్పి నరసింహ, అదనపు కలెక్టర్ రాంబాబు లతో కలిసి జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు 24 గంటలపాటు అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని అన్నారు బుధవారం 17 మంది ఫోన్ చేసి సమస్య తెలుజేయగా అన్ని పరిష్కరించామని ఇలాగే అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ మరో 48 గంటలు ప్రజలకి అందుబాటులో ఉండాలని అన్నారు గ్రామాలలో శిదిలావ్యవస్థ లో ఉన్న పాత ఇల్లులు గుర్తించి అందులో ఉంటున్న ప్రజలను రెవెన్యూ పంచాయతీరాజ్ అధికారులు సమన్వయం చేసుకుంటూ వారికి రిలీఫ్ క్యాంపులో కి తరలించాలని సూచించారు.గోడలు తడిసి ఉండటంవల్ల విద్యుత్ షాక్ తగలకుండా ఎలక్ట్రిసిటీ సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు ఇరిగేషన్ శాఖ అధికారులు చెరువులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఎలాంటి డామేజ్ లు కాకుండా చూసుకోవాలని తెలిపారు.

కల్వర్ట్ లు,బ్రిడ్జిలు పైనుండి నీరు ప్రవహిస్తే అక్కడ సిబ్బందిని నియమించాలని,ఎక్కడైనా రోడ్లు తెగితే వెంటనే సమాచారాన్ని కంట్రోల్ రూమ్ కి తెలియజేయాలని,జాతీయ రహదారులపై నీరు నిలవకుండా చూడాలని ఆదేశించారు

వైద్య శాఖ సిబ్బంది యాంటీవీనం ఇంజక్షన్, ప్రసవాలకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అదేవిధంగా వరదల తర్వాత సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. నాణ్యమైన త్రాగు నీరును సరఫరా చేయాలని ఎక్కడైనా వరదలతో పైప్ లైన్ తెగిపోతే అక్కడ క్లోరినేషన్ టెస్ట్ చేసిన తర్వాతే త్రాగునీరు సరఫరా చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి వివి అప్పారావు,ఆర్డిఓ వేణుమాధవ్, డిపిఓయాదగిరి,ఆర్ %డ% బి ఎస్ ఈ సీతారామయ్య, పి ఆర్ ఈ ఈ మాధవి,వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, సి పి ఓ కిషన్ డిఎంహెచ్ఓ చంద్రశేఖర్,డి సీ హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు, జి జి హెచ్ సూపరిటీడెంట్ శ్రవణ్ కుమార్,ఇరిగేషన్ అదికారి నవికాంత్, మిషన్ భగీరథ శ్రీనివాస్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో పొంగి పోతున్న మూసీ నది , పురానాపూల్, మూసారాంబాగ్ బ్రిడ్జ్‌లను ముంచెత్తిన వరద నీరు

## బేగంబజార్ లో కుప్పకూలిన ఓ పాత భవనం



**ప్రజాబలం ప్రతినిది** హైదరాబాద్, ఆగస్టు 14 హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలకు తోడు హిమాయత్‌సాగర్ గేట్లు ఎత్తి ఎత్తడంతో మూసీ నదిలో ప్రవాహం భారీగా పెరిగింది. అంబర్‌పేట్‌లోని మూసారంబాగ్ బ్రిడ్జికి ఆనుకొని గత మూడు రోజులుగా మూసీ నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు, అంబర్‌పేట్ తహసీల్దార్ సిబ్బంది ట్రాఫిక్‌ను దారి మళ్లించారు. వరద ప్రభావం తగ్గడంతో బుధవారం రాత్రి మలక్‌పేట్ నుంచి అంబర్‌పేట్ మూసారంబాగ్ బ్రిడ్జి మీద నుంచి వాహనాల రాకపోకలకు అనుమతించారు. అయితే తాజాగా వరద ప్రభావం పెరగడంతో మళ్లీ రాకపోకలు నిలిపివేశారు.గోల్నాక కొత్త బ్రిడ్జిపై ట్రాఫిక్ : మూసారంబాగ్ బ్రిడ్జిపై నుంచి వరద తగ్గించడానికి మూసీలో పేరుకుపోయిన గుర్రపుడెక్క, బురద మట్టిని పొక్లైన్‌తో హైడ్రా ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. గత రెండు రోజుల నుంచి ఈ ప్రక్రియ కొనసాగుతోంది. హిమాయత్ సాగర్?కు వరద పెరగడంతో 9 గేట్లు ఎత్తిన నేపథ్యంలో మూసారంబాగ్ బ్రిడ్జ్ పైకి వరద అంతకంతకూ పెరుగుతోంది. అంబర్‌పేట్ తదితర ప్రాంతాల నుంచి మూసారంబాగ్ బ్రిడ్జిపై నుంచి వాహనాల రాకపోకలు గత కొంతకాలంగా పోలీసులు నిలిపివేశారు. మలక్‌పేట్ నుంచి బ్రిడ్జిపై మీదుగా అంబర్‌పేట్ వైపు వాహనాల రాకపోకలకు అనుమతి ఉన్నప్పటికీ వరద ప్రవాహం పెరగడంతో వాహనాల దారి మళ్లించారు. దీంతో గోల్నాక కొత్త బ్రిడ్జిపై ట్రాఫిక్ మరింత పెరిగింది.

హైదరాబాద్?లో భారీ వర్షం మూసారంబాగ్ బ్రిడ్జిపై వాహనాల దారి మళ్లింపు

జాప్యాన్ని అతి త్వరగా నివారించాలి : ముసారాబాద్ బ్రిడ్జిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి జరుగుతున్న జాప్యం వల్ల నిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది. దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట్ తదితర ప్రాంతాల నుంచి వాహనాల రాకపోకలు పెరగడంతో ప్రతి నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతోంది. ట్రాఫిక్ పోలీసులు మూసారంబాగ్ బ్రిడ్జిపై నుంచి వాహనాల రాకపోకలను పూర్తిగా రద్దు చేశారు. ప్రత్యేకంగా పోలీస్ పహారాన్ని కూడా ఏర్పాటు చేశారు. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని అతి త్వరగా నివారించాలని వాహనదారులు కోరుతున్నారు.మరోవైపు మూసీ ప్రవాహం పురానాపూల్ వద్ద ఉన్న శివాలయాన్ని ముంచెత్తింది. అక్కడి స్మశాన వాటిక కూడా నీట మునిగింది. ఫలితంగా అక్కడ జరగాల్సిన అంత్యక్రియలకు విఘాతం కలిగింది. శవాలను కాల్చేందుకు ఉపయోగించే కట్టెలు నీటిలో కొట్టుకుపోయి తేలియాడుతున్నాయి. వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉండటంతో మూసీ పరిసర ప్రాంత వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులు భావిస్తున్నారు.తప్పిన పెను ప్రమాదం : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వరుణుడి ప్రతాపానికి హైదరాబాద్ బేగంబజార్?లో ఓ పాత కుప్పకూలింది. బేగంబజార్ ఫీలా?నాలో ఈ ఘటన జరిగింది. ఆ సమయంలో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. భవనం శిథిలావస్థకు చేరుకుందని కూల్చేయాలని గతంలో జీహెచ్ఎంసీ అధికారులు నోటీసులు ఇచ్చిన భవన యజమాని పట్టించుకోలేదు. బేగంబజార్లో ఇలాంటి పురాతన బిల్డింగ్స్?లోనే వ్యాపారులు షాప్స్ కొనసాగిస్తున్నారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతం కావడంతో కూలిపోయే స్థితిలో ఉన్న భవనాలను కూల్చేయాలని స్థానిక డిమాండ్ చేశారు. కేవలం నోటీసులు ఇచ్చి బల్దియా అధికారులు సరిపెడుతున్నారని ఆరోపించారు.

# బీసీ సభ... మళ్లీ వాయిదా

హైదరాబాద్, ఆగస్టు 14, . ఏ ముహూర్తాన బీసీ రిజర్వేషన్ డిమాండ్‌తో సభ ను కరీంనగర్ లో నిర్వహిస్తామని చెప్పారో.. అప్పటి నుంచి ఏదీ కలిసి రావడం లేదంట. చివరకు ప్రకృతి సైతం సహకరించడం లేదు. ఆ క్రమంలో బీసీ సభ రెండుసార్లు వాయిదాపడింది. తిరిగి ఎప్పుడు నిర్వహిస్తారనేది మాత్రం స్పష్టత లేదు. సభ వాయిదాతో పార్టీ నాయకులు, కేడర్ లోనూ నైరాశ్యం నెలకొంది.

పదేపదే సభను వాయిదా వేస్తుండటం వెనుక గులాబీ నేతల లెక్కలేంటి? బీసీల రిజర్వేషన్ పై పోరాటానికి సిద్ధమైన బీఆర్ఎస్. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు గులాబీ పార్టీ సన్నద్ధమైంది. అందులో భాగంగానే కరీంనగర్ వేదికగా బీసీ కదనభేరి పేరుతో బీసీభారీ బహిరంగసభ నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ నెల 8న నిర్వహిస్తామని తొలుత ప్రకటించిన పార్టీ.. మళ్లీ వర్షం, వరుస సెలవుల నేపథ్యంలో వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. మళ్లీ గురువారం సభ నిర్వహిస్తామని పార్టీ బీసీ నేతలు సమావేశమై మరీ తేదీని ప్రకటించారు. అంతేకాదు కరీంనగర్ కు వెళ్లి అక్కడ సైతం మీడియా సమావేశం నిర్వహించి మరీ సభపై ప్రకటన చేశారు. సభకు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని భారీగా బీసీ సభకు జనం తరలించి విజయవంతం చేస్తామని నేతలు వెల్లడించారు. బీఆర్ఎస్ కంటే ముందు నుంచే ఆ పార్టీలో రెబల్ అవతారమెత్తిన తెలంగాణ జాగ?తి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా గళమెత్తుతున్నారు. దానిపై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను కూడా సమర్ధించారు. అయితే అప్పట్లో ఆర్డినెన్స్‌పై వ్యతిరేక స్వరం వినిపించిన బీఆర్ఎస్ నేతలు తర్వాత రూటు మార్చుకున్నారు. కవితను ఫాలో అవుతూ స్థానిక సంస్థల ఎన్నికల లెక్కలతో బీఆర్ఎస్ కూడా బీసీ నినాదం ఎత్తుకోక తప్పలేదు. బీఆర్ఎస్ సభకు కాలం కలిసి రావడం లేదా? అందుకే కరీంనగర్‌లో భారీ ఎత్తున బీసీ సభ నిర్వహించాలని బీఆర్ఎస్ భావించింది. కానీ సభకు మాత్రం కాలం కలిసి రావడం లేదు.. ప్రకృతి సైతం సహకరించడం లేదు. మళ్లీ ఈ నెల 14 నుంతిచి 17 వరకు రాష్ట్రంలో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో సభను వాయిదా వేస్తున్నట్లు సభ నిర్వహణ బాధ్యతలు చేపడుతున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రకటించారు. దీంతో పార్టీ నాయకుల్లో, కేడర్ లో నైరాశ్యం నెలకొంది.

కరీంనగర్ లో సభ పెట్టడం బీఆర్ఎస్ కు సెంటిమెంట్ గా భావించి అక్కడి నుంచి స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రచారాన్ని శ్రీకారం చుట్టాలని, అన్ని జిల్లాల్లోనూ బీసీ సభలు పెట్టి వారి ఓటు బ్యాంకును పార్టీ వైపు మళ్లించేందుకు ప్రణాళికలు రూపొందించింది. అయితే ఆ సభ రెండోసారి కూడా వాయిదా పడినట్టు ప్రకటించింది. వాతావరణ శాఖ హెచ్చరికలతో వాయిదా వేస్తున్నట్లు ప్రకటన. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే బీసీ కదన భేరి సభను వాయిదా వేస్తున్నట్లు మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు. ప్రస్తుతం సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని, అయితే.. వాతావారణ శాఖ చెప్పిన అంశాలను పరిగనణలోకి తీసుకొని వాయిదా వేస్తున్నట్లుగా ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈనెల 14, 15, 16, 17 తేదీల్లో అతి భారీ వర్షాలు పడే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ జారీ చేసిన ముందస్తు చేసిన హెచ్చరికల మేరకు.. బీసీ కదన భేరి వాయిదా వేస్తున్నామని, సభ ఎప్పుడు నిర్వహించే విషయాన్ని త్వరలోనే ప్రకటిస్తామని, పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. సభ వరుస వాయిదాలతో అంతర్మథనంలో బీఆర్ఎస్ శ్రేణులు. వాస్తవానికి కామారెడ్డి లో బీసీ డిక్లరేషన్ ప్రకటించి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ప్రభుత్వ తీరును ఎండగట్టాలని బీఆర్ఎస్ భావించింది. బీసీలను 42శాతం రిజర్వేషన్ల పేరుతో వంచన చేస్తుందనే అంశాన్ని ప్రజలకు వివరించేందుకు సిద్ధమైంది. అందులో భాగంగానే సభ నిర్వహణకు సిద్ధమైంది. అయితే సభ ప్రకటన చేసిన దగ్గర నుంచి గులాబీకి కలిసి రావడం లేదు. సభతో అటు నేతల్లోనూ, ఇటు కేడర్ ల్లోనూ జోష్ నింపాలని భావించింది. స్థానిక సంస్థల్లోనూ ఎలాగైనా సత్తాచాటాలని అనుకుంది. కానీ పరిస్థితులు అనుకూలించకపోవడంతో రెండుసార్లు సభ వాయిదాపడింది. దీంతో బీసీ నేతలు సైతం అంతర్మథనంలో పడినట్లు అయింది. ఆర్థిత భారం పెరుగుతుందని నేతలు సంశయిస్తున్నారా? రాష్ట్రంలో ప్రస్తుతం వ్యవసాయ పనులు జోరుగా సాగుతున్నాయి.

దీనికి తోడు వరుణుడు కూడా సహరిస్తుండటంతో గ్రామాల్లోని ప్రజలంతా పనుల్లో నిమగ్నమయ్యారు. దీంతో బీఆర్ఎస్ చేపట్టిన సభకు సైతం జనసమీకరణ కష్టమే కానుంది. మరోవైపు వర్షాల కారణంతో జన సమీకరణ చేయడం కష్టంతో కూడుకున్నపని. అంతేకాదు ఆర్థిక భారం సైతం పెరిగే అవకాశంఉందని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు.

సభ వాయిదా వేసుకోవడానికి అది కూడా ప్రధాన కారణంగా కనిపిస్తోంది. అధిష్టానానికి సైతం మింగుడు పడని ప్రస్తుత పరిస్థితులు. బీసీ నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని భావించిన పార్టీ అధిష్టానానికి సైతం ప్రస్తుత పరిస్థితులు మింగుడుపడటం లేదంట. మరోవైపు పార్టీ అధికారంలో లేకపోవడంతో సభ నిర్వహణపై కొంతమంది నేతలు సైతం అంతగా ఆసక్తి చూపడం లేదనే ప్రచారం జరుగుతుంది. అధికారంలో ఉన్నప్పుడు ద్వితీయశ్రేణి నాయకులను పట్టించుకోకపోవడం, పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు సైతం ఇవ్వకపోవడంతో వారు నరాజ్‌గా ఉన్నారు. అందుకే ఇప్పుడు సభకు జన సమీకరణ చేయాలని పార్టీ సీనియర్ నేతలు ఆదేశించినా ఆశించిన స్పందన రావడం లేదంట. విజయవంతం కాకపోతే పరువు పోతుందని వాయిదా వేశారా? వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఎవరి టికెట్లు ఇస్తారో తెలియదు.. పార్టీ అధిష్టానాన్ని, లోకల్ గా ఉన్న ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులను నమ్మే పరిస్థితి లేకపోవడంతో ఎవరు ముందుకు రావడం లేదనే ప్రచారం జరుగుతుంది.

ఈ పరిస్థితుల నేపథ్యంలో సభ విజయవంతం కాకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పార్టీపై ప్రభావం పడుతుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా భంగపాటు తప్పదనే భయంతోనే సభ వాయిదా వేశారన్న ప్రచారం ఊపందుకుంది. మొత్తానికి బీఆర్ఎస్ తలపెట్టిన బీసీ సభ వాయిదాల పర్వంపై పొలిటికల్ సర్కిల్స్‌లో పెద్ద చర్చే జరుగుతోందిప్పుడు

# మారనున్న 9 దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

ఖమ్మం, ఆగస్టు 14, తెలంగాణ దేవాదాయ శాఖ ఆలయాల అభివృద్ధికి.. భక్తుల సౌకర్యార్థం మెరుగైన వసతులకు ప్రణాళికలు రచించింది. ఈ నేపథ్యంలో.. తొమ్మిది ముఖ్య క్షేత్రాలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసి.. రూ. 779.74 కోట్ల నిధులు కేటాయించింది. మంత్రి కొండా సురేఖ ఈ పథకాలను ప్రకటించారు. ఆలయాల అభివృద్ధికి నిధులివ్వడమే కాక.. దేవాలయాల భూములను కాపాడేందుకు డిజిటలైజేషన్ మొదలుపెట్టారు. ఈ సంస్కరణలు దేవస్థానాల పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.తెలంగాణలోని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న దేవాలయాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ క్రమంలో.. రాష్ట్రంలోని తొమ్మిది ప్రముఖ దేవాలయాల కోసం ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను రూపొందించింది..అఉఈ, ఇతర నిధుల నుంచి మొత్తం రూ. 779.74 కోట్లతో ఈ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. తెలంగాణలో 48 ఆలయాల్లో ఎస్డీఎఫ్ పనులకు రూ.64 కోట్లకు పైగా నిధులు కేటాయించనున్నారు. ఆర్ అండ్ బీ వర్క్ కింద 24 దేవాలయాల్లో రూ.7.86 కోట్లు ఇవ్వనున్నారు. వీటితో పాటు.. మ తెలంగాణలో చిన్న చిన్న ఆలయాలకు రూ.502 కోట్లను సీజీఎఫ్ నిధుల కింద కేటాయించనున్నారు.ఈ మాస్టర్ ప్లాన్‌లో చేర్చిన తొమ్మిది ముఖ్య దేవాలయాలు ఇలా ఉన్నాయి. వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయం,భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం, బాసర జ్ఞానసరస్వతి దేవస్థానం, కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం, కొడంగల్ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానం, ఆలంపూర్లోని జోగులాంబ బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయం,కీసరగుట్ట రామలింగేశ్వరస్వామి ఆలయం, ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, చెర్వుగట్టు పార్వతిజడల రామలింగేశ్వరస్వామి ఆలయం.ఈ దేవాలయాల అభివృద్ధి కోసం ఇప్పటికే వేములవాడకు రూ. 111.25 కోట్లు, బాసరకు రూ. 50 కోట్లు, భద్రాచలానికి రూ. 34 కోట్లు, కొడంగల్‌కు రూ. 30 కోట్లు వంటి నిధులు కేటాయించారు. ఇది ఆలయాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడమే కాకుండా, పర్యాటక రంగానికి కూడా ఊతమిస్తుంది.దేవాలయాల అభివృద్ధిపై దృష్టి సారించడంతో పాటు, దేవాదాయ భూముల పరిరక్షణకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. హైదరాబాద్‌లోని బొగ్గులకుంట ఎండోమెంట్ ఆఫీసులో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొన్న మంత్రి సురేఖ, కడ్తాల్ గ్రామంలో ఎండోమెంట్ ల్యాండ్స్ డిజిటలైజేషన్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ ప్రక్రియను ఏడాదిలోగా పూర్తి చేస్తామని ఆమె తెలిపారు.ఈ చర్యల ద్వారా దేవాదాయ భూముల ఆక్రమణలకు అడ్డుకట్ట వేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే.. దేవాదాయ శాఖలో ఫైళ్ల క్లియరెన్స్‌ను వేగవంతం చేయడానికి ఈ-ఆఫీసు విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ నూతన విధానం వల్ల పెండింగ్‌లో ఉన్న ఫైలు పారదర్శకంగా ముందుకు వెళ్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. ఈ సంస్కరణలు దేవాదాయ శాఖలో మరింత జవాబుదారీతనాన్ని, సమర్థతను పెంచే అవకాశాలు ఉన్నాయి.

# కనిపించకుండా దోచేస్తున్న ఆర్టీసీ

నల్గొండ, ఆగస్టు 14, పండుగొస్తే ప్రయాణికులకు అవస్థలు కల్పించడం.. స్పెషల్ బస్సుల పేరిట భారీగా క్యాష్ చేసుకోవడం టీజీఎస్ఆర్టీసీకి పరిపాటిగా మారింది. మహాలక్ష్మి పథకం తెచ్చినప్పటి నుంచి ప్రయాణికులపై భారీగా భారం మోపుతున్నదిరాఖీ పర్వదినాన ఆడబిడ్డలకు సరిపోను ఉచిత బస్సు సర్వీసులను కల్పించని అదే ఆర్టీసీ ప్రత్యేక బస్సుల్లో వెళ్లేలా పాచిక పన్నింది.

ఆ ప్రత్యేక బస్సుల్లో ఉన్న చార్జీల కంటే సుమారు 30 శాతం వరకు అదనపు భారం మోపింది. దీంతో రాఖీ పండగకని ఇంటికి వెళ్లాలనుకుంటే అదును చూసి ఆర్టీసీ సంస్థ నిలువుదోపిడీ చేస్తున్నదని లక్షలాది మంది ఆడబిడ్డలు ఆవేదన వ్యక్తంచేశారు. బస్టాండ్లలో ఉన్న రద్దీకి భయపడి పిల్లా పాపలతో వెళ్లిన ఎందరో ఆడబిడ్డలు ఖునా కూడా ప్రత్యేక బస్సుల్లో వెళ్లారు. బస్సెక్కాక అదనపు చార్జీలతో కండక్టర్లు కొట్టే టిక్కెట్లు చూసి అవాక్కవడం వారి వంతయింది. సాధారణ రోజుల్లో టికెట్ రూ.100 ఉంటే.. స్పెషల్ బస్సుల పేరుతో రూ.150 వరకు వసూలు చేశారు. రూ.200 టికెట్ ధర ఉంటే రూ.300 తీసుకున్నారు. నల్లగొండ నుంచి మిర్యాలగూడకు సాధారణ చార్జీ రూ.60 ఉండగా రాఖీ పండుగ సందర్భంగా రూ.120కి పెంచారు.డీలక్స్ లో రూ. 100 ఉన్న చార్జీని రూ. 240 స్పెషల్ పేరుతో వసూలు చేశారు. ఎల్బీ నగర్ నుంచి సూర్యాపేటకు రూ.200 ఉన్న చార్జీ రూ.310కి పెంచారు.కొన్నిచోట్ల రెట్టింపు టికెట్లతో క్యాష్ చేసుకున్నారు.

పెరిగిన ధరలను చూపుతూ ప్రయాణికులను ఆర్టీసీ నిలువుదోపిడీ చేస్తున్నదని సోషల్ మీడియా వేదికగా వందలాది ఈ రాఖీకి ఆర్టీసీ కోట్లల్లోనే ఆర్జిస్తుందని, మహాలక్ష్మి ఉచిత ప్రయాణం పథకం నష్టాలను పూడ్చుకునేందుకే ఈ మార్గాన్ని ఎంచుకున్నదని విశ్లేషకులు విమర్శిస్తున్నారు.రాఖీ పండుగ సందర్భంగా నల్లగొండ రీజియన్లలోని 7 బస్ డిపోలు మహిళా ప్రయాణికులతో కిటకిటలాడాయి. శుక్రవారం నుండి సోమవారం వరకు అన్ని బస్టాండ్లలో విపరీతమైన రద్దీ కనిపించింది. డిపోలకు ఏ బస్సు వచ్చినా చార్జీలతో సంబంధం లేకుండా సీట్ల కోసం ప్రయాణికులు ఎగబడ్డారు.గంటల తరబడి బస్సుల కోసం వేచిచూసిన వారు.. వచ్చిన ఒక్క బస్సును అందుకోవాలని పిల్లలను వెంటేసుకొని సీట్ల కోసం పరుగెత్తారు. ఇక ఉచిత బస్సులు కంటికి కనిపించడకపోవడంతో స్పెషల్ బస్సుల్లోనే ప్రయాణాలు సాగించారు. ఆయా డిపోల నుంచి రెగ్యులర్గా తిరిగే బస్సులను ఆపి.. వాటిల్లో కొన్నింటికి స్పెషల్ బోర్డులు తగిలించి తిప్పారని ప్రయాణికులు మండిపడ్డారు.నలగొండ ఆర్టిసి రీజియన్ పరిధిలోని ఏడు బస్సు డిపోల రాఖీ పండగ సందర్భంగా మహిళలకు ఇబ్బందులు కలగకుండా 150 స్పెషల్ బస్సులను ఏర్పాటు చేశాం. ఇందులో భాగంగా 8,9,10,11 తేదీల్లో స్పెషల్ బస్సుల్లో ప్రస్తుతం ఉన్న టికెట్ పై అదనంగా30 శాతం వసూలు చేశాం. స్పెషల్ బస్సుల్లో 4 రోజుల్లో 14 లక్షల మంది ప్రయాణికులు సద్వినియోగం చేసుకున్నారు. ఇందులో తొమ్మిది లక్షల మంది మహిళలు, 5 లక్షల మంది పురుషులు ఉన్నారు. ఈ స్పెషల్ బస్సుల ద్వారా రూ.9 కోట్ల ఆదాయం వచ్చింది.

# భద్రాద్రికి ఐఎస్ఓ గుర్తింపు



ఖమ్మం, ఆగస్టు 14, భద్రాచలం భద్రాద్రి శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయం దక్షిణాది అయోధ్యగా ప్రసిద్ధి గాంచింది. ప్రతి ఏటా ఇక్కడ శ్రీరామనవమి వేడుకలు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ప్రభుత్వం తరఫున భద్రాద్రి రామయ్యకు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. నిత్యం వందలాది మంది భక్తులు రాములవారి దర్శనానికి తరలి వస్తారు. ఇదిలా ఉండగా తాజాగా భద్రాద్రి ఆలయం అరుదైన ఘనత సాధించింది. దక్షిణాది అయోధ్యగా వాసికెక్కిని భద్రాద్రి ఆలయానికి ఐఎస్ఓ (ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ స్టాండర్డైజేషన్) గుర్తింపు లభించింది. ఆ వివరాలు..భద్రాచలంలో కొలువైన శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయం మరో అరుదైన ఘనత సాధించింది. భద్రాద్రి ఆలయానికి ఐఎస్‌వో గుర్తింపు లభించడం విశేషం. దీనికి సంబంధించి ఐఎస్‌వో 9001:2015, 22000:2018 సర్టిఫికెట్లను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.. దేవస్థానం ఈవో ఎల్ రమాదేవికి మంగవారం అందజేశారు. హైదరాబాద్‌లో ఆమెకి ఈ సర్టిఫికెట్లు అందజేశారు మంత్రి కొండా సురేఖ. ఈ రెండు ఐఎస్ఓ సర్టిఫికెట్లు.. ఆహార భద్రత, ప్రసాదాల తయారీ, నిర్వాహణ స్థాయిల్లో మెరుగైన ప్రమాణాలు పాటించినందుకు గాను అందించినట్లు తెలిపారు.సర్టిఫికెట్ల జారీకి సంబంధించి గత నెల అనగా జులై 29న ఐఎస్‌వో బృందం భద్రాద్రి ఆలయాన్ని సందర్శించి గుడిలోని పలు విభాగాలను పరిశీలించింది. భద్రాద్రి ఆలయానికి ఐఎస్‌వో గుర్తింపు లభించడంతో దేవస్థానం అధికారులు, వైదిక పరిపాలన సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి ఆలయానికి ఇప్పటికే ఎఫ్ఎస్ఎస్ఎఐ గుర్తింపు కూడా లభించింది. ఇదే కాక కొన్ని రోజుల క్రితమే భద్రాద్రి ఆలయంలోని స్వామి వారి చిత్రాలకు సంబంధించి కాపీరైట్ హక్కులను సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఐఎస్ఓ సర్టిఫికెట్ రావడంపై భద్రాద్రి భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఐఎస్ఓ గుర్తింపు అంటే.. ఒక సంస్థ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా దాని సేవలు, ఉత్పత్తులు, నిర్వహణ వ్యవస్థలను కలిగి ఉందని నిర్ధారించే ఒక గుర్తింపు. ఐఎస్ఓ సర్టిఫికెట్ లభించడం అంటే ఆ సంస్థ నాణ్యత, భద్రత సమర్థతకు నిదర్శనంగా భావిస్తారు. ఐఎస్ఓ అనేది ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ప్రమాణాలను అభివృద్ధి చేసే ఒక స్వతంత్ర, ప్రభుత్వేతర అంతర్జాతీయ సంస్థ. ఈ గుర్తింపు లభించిన సంస్థలపై వినియోగదారులకు నమ్మకం ఉంటుంది. అలానే ఇవి అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయనే భరోసాని కలిగిస్తాయి

## వికారాబాద్ జిల్లా లో భారీ వర్షం
## పొంగిపొర్లుతున్న వాగులు వంకలు

వికారాబాద్ జిల్లాలో భారీ వర్షం కురుస్తోంది. దాంతో పలు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. దారూర్ మండల పరిధిలోని నాగసంబంధర్, మోమిన్ కుర్దు, గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. కోట్ పల్లి ప్రాజెక్టు అలుగుపారుతోంది. ధారూర్ మండలం "గురుదోట్ల"గ్రామ చెరువుకు గండి పడడంతో గ్రామస్తులు భయాందోళనలలో వున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న దారూర్ పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు

# కుంగుతున్న రోడ్లు... కూలుతున్న

హైదరాబాద్, ఆగస్టు 14, గత వారం రోజులుగా నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వ ర్షాలకు ప్రజలు అల్లాడుతున్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లో ఏ డివిజన్ చూసిన అడుగడుగునా ప్రమాదం పొంచి ఉంది..... అసంపూర్తిగా మిగిలిన ట్రంక్ లైన్, బాక్స్ డ్రైన్ నాలాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులతో ముంపు సమస్య తీరకపోగా... మరింత ప్రమాదకరంగా మారింది. భారీ వర్షాల వరద నీరు పారుతుండడంతో ఎక్కడ మ్యా న్ హోల్స్ తెరిచి ఉన్నా యో?...ఎక్కడ డ్రైనే జీ పొంగిందో? ఎక్కడ రోడ్డు కుంగుతుందో? తెలియని అయోమయ, ఆ భద్రత పరిస్థితి. ఎక్కడ కరెంట్ తీగలు తెగిపడుతాయో... ఎక్క డ కరెంట్ స్తంభాలు కూలి పడుతాయో అని ప్రజలు బిక్కుబిక్కున గడుపుతున్నారు. వాన వస్తే తమ ఇంటి నుంచి ఆచితూచి అడుగు లు వేస్తున్నారు. నియోజకవర్గంలో గత వా రం రోజులుగా ఇదే సమస్య వెంటాడుతుంది. సమస్యలను చక్కదిల్లాల్సిన అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు ఉత్సవ విగ్రహాలుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు అంటూ ప్రజల నుంచి పలు విమర్శలు వస్తున్నాయి.ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఆయా డివిజన్లలో వరద ముంపు పనులు, డ్రైనేజీ పనులు పూర్తి కాలేదు. కొన్ని కాలనీల్లో ప్రారంభించి, మధ్యలో వదిలేయగా... కొన్నిచోట్ల చిన్నచిన్న పనులు పూర్తికాలేదు. భారీ వర్షాలు కురుస్తుండడంతో చాలా ప్రాంతా లు చెరువులను తలపిస్తున్నాయి. నీటిని తొ లగించేందుకు చాలాచోట్ల మ్యాన్ హోల్స్ తెరిచి ఉన్నాయి.ఇటీవల టీకేఆర్ కమాన్ రో డ్డు పరిధిలో ఓ ఫుడ్ డెలివరీ బాయ్ నాలా లో పడి అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డాడు. వరదలో రోడ్డు కనిపించకపో వడంతో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. హయత్ నగర్ జాతీయ రహదారి పై సర్వీస్ రోడ్డు పూర్తిగా కుంగిపోయింది. శివారు ప్రాంతాలు, లోతట్టు కాలనీల్లో ముంపు నివారణకు ట్రంక్ లైన్, బాక్స్ డ్రైన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడుతున్నారు. అయితే, పనులన్నీ వానాకాలం రాక ముందే పూర్తి చేయాలి, కానీ అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో వివిధ కాలనీల్లో పనులన్నీ అసంపూర్తిగా మిగిలిన ఉంటున్నాయి. ముంపు నివారణ పనులకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తున్నా...అధికారుల అలసత్వంతో సకా లంలో పనులు పూర్తి కావడం లేదు. వేసవికాలంలోనే డ్రైనేజీ పైప్ లైన్లు, నాలాల్లో పూడికతీత పనులు పూర్తి చేయాలి. డ్రైనేజీ పైప్ లైన్ మరమ్మతులు, ఓపెన్ నాలాల్లో పూడికతీత, కొత్తగా నాలాల నిర్మాణం చేపట్టి ముంపు సమస్యలను పరిష్కరించాలి. కానీ, జీహెచ్ఎంసీ అధికారులు కార్యాలయాల్లో కూర్చుని ఉంటే పనులు ఎలా పూర్తవుతాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అజమాయిషీ లేకపోవడం... నిధులు సరిపోవడం లేదని... బిల్లులు రాలేదని కాంట్రాక్టర్లు చేపట్టిన పనులను పూర్తి చేయడం లేదు. బీఎన్ రెడ్డి నగర్, హస్తినాపురం వనస్థలిపురం, మన్సూరాబా ద్, హయత్ నగర్, నాగోల్ డివిజన్లలో అనే క కాలనీల్లో చేపట్టిన డ్రైనేజీ, ట్రంక్ లైన్, బాక్స్ డ్రైన్ నాలాల నిర్మాణాలు సగంలో నిలిచాయి.ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ఆయా డివిజన్లలో నాణ్యతా ప్రమాణాల లోపంతో నిర్మించిన డ్రైనేజీలు, రోడ్లు భారీ వర్షాలకు కుంగి, కూలిపోతున్నాయి. కోట్లాది రూపాయలతో చేపట్టిన పనులు నాణ్యత లేకపోవడంతో స్వల్పకాలంలోనే కూలిపోతున్నాయి. చైతన్యపురి, కొత్తపేట, గడ్డి అన్నారం, లింగోజిగూడ డివిజన్లలోని అనేక కాలనీల్లో డ్రైనేజీ మ్యాన్ హోల్స్ పూర్తిగా ధ్వంసమయ్యాయి.మరమ్మతులు లేకపోవడంతో ప్రమాదకరం గా మారుతున్నాయి. వానాకాలంలో వాహనదారులు, ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల ఆయా డివిజన్లలో చేపట్టిన బీటీ రోడ్లు కుంగిపోతున్నాయి. దీంతో అధికారులు, కాంట్రాక్టర్లు పనితీరుకు నిదర్శనం అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## అడుగంటిన భూగర్భ నీరు, వానాకాలంలో నీటి ఇక్కట్లు

అదిలాబాద్, ఆగస్టు 14, వేసవికాలంలోనే కాదు వర్షాకాలంలో సైతం మంచినీటి కోసం ప్రజలు తిప్పలు పడుతున్నారు. కనీస మౌలిక సదుపాయా లు లేక ఆదిలాబాద్ జిల్లాలోని పలు గ్రామా ల ప్రజలు నేటికీ ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇదే కోవకు చెందింది బజారత్నూర్ మండలంలోని దిగ్నూర్ గ్రామం.వర్షాకాలంలో సైతం గ్రామస్తులు ఇంటింటికి తిరిగి నీళ్ల ఆడుకునే పరిస్థితి నెలకొం దంటే వారి పరిస్థితి ఏ విధంగా ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. గ్రామంలో మంచినీళ్లు లేవు, మురికి కాలువలు లేవు, చెత్త చెదారం పేరుకుపోయి అపరిశుభ్రత తాండవిస్తోంది. గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు రాక.. నీటి కోసం గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బంది అంతాఇంతా కాదు.వర్షాకా లంలోనే నీటి కోసం ఇంత ఇబ్బంది పడుతుంటే ఇక వేసవికాలంలో గ్రామస్తులు అవస్థలు చెప్పనక్కర్లేదు. గ్రామంలో ఉన్న ఏకైక బోరు సైతం చెడిపోయి సంవత్సరాలు గడుస్తున్న పట్టించుకునే నాథుడే లేడు. దిగ్నూర్ గ్రామంలో సరైన రహదారులు మురికి కాలువలు లేక చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం పెద్దజల్లుతోంది. గ్రామ పంచాయతీ పాలకవర్గాలు లేక వర్షాకాలంలో పారిశు ధ్యం పనులు జరగక ప్రజలు సీజనల్ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు. తమ పంచాయితీకి నిధులు లేవు, కొట్టిన బిల్లులు కూడా ఇప్పటి వరకు క్రెడిట్ కాలేదు. మేము మా జేబులో నుండి డబ్బులు పెట్టాము.

# వన మహోత్సవంలో భాగంగా “మామిడి మధుబన్” లో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్



**అదిలాబాద్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** గురువారం వన మహోత్సవం సందర్భంగా గురువారం స్థానిక సెకండ్ బెటాలియన్ యాపల్‌గూడలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన “మామిడి మధుబన్” లో 600 మామిడి మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐఏఎస్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్, ముఖ్య అతిథులుగా పాల్గొనగా, సెకండ్ బెటాలియన్ కమాండెంట్ నితిక పంత్, ఐపీఎస్, ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్, ఐపీఎస్ తదితర అధికారులు పాల్గొన్నారు.



కలెక్టర్ రాజర్షి షా , ఇతర అధికారులు బెటాలియన్ ఆవరణలో “మామిడి మధుబన్” పేరుతో ఏర్పాటు చేసిన విస్తృత మామిడి తోటలో మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.

కార్యక్రమ అనంతరం, బెటాలియన్ సిబ్బందితో కలిసి అత్యవసర పరిస్థితుల్లో స్పందించగల శిక్షణ పొందిన వందమందితో ఎస్డిఆర్ఎఫ్ (%ాణ=ఖీ%) ఈ బృందం వరదల వంటి అత్యవసర సందర్భాల్లో ప్రజలకు సహాయం చేయడం కోసం ప్రత్యేకంగా శిక్షణ పొందిన డెమో ను తిలకించారు.

అనంతరం రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ, ప్రభుత్వ ఆస్తుల రక్షణ తదితర అంశాలపై శిక్షణ పొందిన సిబ్బందిచే డెమో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ “జిల్లాలో అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందనకు సిద్దంగా ఉండేందుకు 24 గంటలూ అప్రమత్తంగా ఉండే బృందాలు సిద్ధంగా ఉండాలని. వర్షాలు, వరదలు, విపత్తుల సమయంలో వీరు ప్రజలకు అత్యవసర సహాయాన్ని అందించాలని పేర్కొన్నారు.

జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



ముఖ్యమంత్రి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై, రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రితో పాటు చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలు విడుదల చేశామని అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి విధుల్లో హాజరుకావాలని సూచించారు. రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, జనజీవనానికి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో వర్షాల ప్రభావం, లోతట్టు ప్రాంతాల పరిస్థితి, వరద ముప్పు ఉన్న ప్రదేశాలపై కలెక్టర్ల నుండి సమాచారం సేకరించారు. అవసరమైన రక్షణ చర్యలు, సహాయక బృందాల మోహరింపు, కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు వంటి అంశాలపై మంత్రి సూచనలు జారీ చేశారు.



ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావం వల్ల ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కడెం ప్రాజెక్టు ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో స్థితిని ఇరిగేషన్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, నీటి మట్టం పెరిగిన సందర్భంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారని చెప్పారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న గ్రామాల వారీగా తహసీల్దార్లు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బందిని అప్రమత్తంగా ఉండమని ఆదేశించామని తెలిపారు. అలాగే వైద్య సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి, అవసరమైన చోట్ల వెంటనే మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి, వర్షాల వల్ల ప్రభావితమైన ప్రజలకు తగిన వైద్య సేవలు అందించాల్సిందిగా ఆదేశించామని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో రక్త సరఫరా కొరత తలెత్తకుండా జిల్లా వ్యాప్తంగా ఈనెల 15 నుండి 21 వరకు బ్లడ్ డొనేషన్ క్యాంపులను నిర్వహిస్తున్నామని తెలిపారు. అత్యవసర పరిస్థితులు, తక్షణ సహాయం కోసం కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్‌ను 24 గంటలు పనిచేసే విధంగా ఏర్పాటు చేశామని, ప్రజలు 9100577132 ద్వారా సమాచారాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. రహదారులు, వంతెనల వద్ద పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైతే వాహన రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, బైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిగి పరిసర ప్రాంతాల్లో భూ ప్రకంపనలు

వికారాబాద్ పరిగి పరిసర ప్రాంతాల్లో భూ ప్రకంపనలు నమోదయ్యాయి. భూమి రెండు నుండి మూడు సెకన్లు కంపించింది. రంగాపూర్, బసిరెడ్డి పల్లి, న్యామత్ నగర్ లలో జనాలు ఇళ్ళ నుండి బయటకు వచ్చారు. గురువారం తెల్లవారు జామున 3:47 సమయంలో భూకంపం సంభవించింది. భూ క్రపంనలపై జనాలు గుంపులుగా చేరి చర్చించుకుంటున్నారు. అధికారులు అప్రమత్తమయ్యారు. బసిరెడ్డి పల్లికి చేరుకున్న పోలీసులు, గ్రామస్థులనుంచి ఆరా తీస్తున్నారు.

# వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి

**రాష్ట్రం లో భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి:**
**సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయలు విడుదల**
**ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి.**
**సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలి :**
**రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై**
**రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**
**తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావు తో కలసి గురువారం సచివాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి లు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్నారు.**



**అదిలాబాద్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయలు విడుదల చేసినట్లు తెలిపారు.

ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని ,వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు.

వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలని భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జనజీవనానికి ఎలాంటి ఇబ్బంది ఆటంకాలు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.




భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితిని గురించి మంత్రి కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరద సహాయక చర్యలకు జిల్లాకు రూ. కోటి మంజూరు చేయడం జరిగిందని అన్నారు.

సెలవుల్లో వెళ్లిన అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేయాలని తెలిపారు.

భారీ వర్షాల వల్ల సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు.

లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు.

లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. సీజన్లో వ్యాదులు , అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లోజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావు తో కలసి గురువారం డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయలు విడుదల చేసినట్లు తెలిపారు.

ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని సూచించారు. వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు ఆదేశించారు.

వచ్చే మూడు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జనజీవనానికి ఎలాంటి ఇబ్బంది, ఆటంకాలు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితిని గురించి మంత్రి కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టాల్సిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీ ఆర్ఎఫ్ సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ముంపునకు గురయ్యే ప్రాంత సమస్య శాశ్వతంగా పరిష్కరించేందుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. నీళ్లు చేరిన కాజ్ వేలపై రవాణా నిలిపి వేయాలని సూచించారు. బారికేడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు ఎలాంటి ప్రాణ నష్టం కలుగకుండా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుందని, రానున్న రోజుల్లో కూడా ఇలానే అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పర్యవేక్షణకు ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయి అధికారులు ఉమ్మడి జిల్లాలలో పర్యవేక్షణ చేయనున్నారని తెలిపారు. ఇరిగేషన్ వనరులు ఇరిగేషన్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వర్షాలు తగ్గిన తరువాత అంటు వ్యాధులు. ప్రబల కుండా అత్యవసర వైద్య సేవలు అందించాలని సూచించారు.

సీఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ క్లౌడ్ బరస్ట్ వల్ల తక్కువ సమయంలో ఎక్కువ వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షపాతం అధికంగా ఉంటే పాఠశాలలకు సెలవులు ఇవ్వాలని తెలిపారు. వాతావరణ శాఖ ముందస్తు సూచన మేరకు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో పాల్గొన్న

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా చిట్యాలలో 168 మిల్లీమీటర్లు, రేగొండలో 135 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తెలిపారు.

నాలుగు కాజ్‌వేలపై నీరు చేరడంతో ప్రజల రాకపోకలు చేయకుండా పటిష్ట నియంత్రణకు పోలీస్, రెవెన్యూ, పంచాయతి సిబ్బందితో భారీ కేడింగ్ ఏర్పాటు చేసి రాకపోకలు నియంత్రణ చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, బుద్దారం ప్రభుత్వ పాఠశాలలో నీరు చేరిన నేపథ్యంలో అక్కడ శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి పర్యటించి తక్షణ రక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో ముందస్తు సన్నద్ధతో యంత్రాంగం ఆసాంతం అప్రమత్తంగా ఉన్నట్లు వివరించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వరదల్లో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా పటిష్ట చర్యలు.

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు.**

**వరద సహాయక చర్యల కోసం జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయలు విడుదల.**

**భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్, తుమ్మల నాగేశ్వరరావు.**





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) ఆగస్టు 14**: వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాష్ట్రంలో అల్పపీడనం వల్ల కురిసే భారి నుంచి అతి భారీ వర్షాల వల్ల ఎక్కడ ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సీఎస్ కే. రామకృష్ణారావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశానికి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ 2 రోజుల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో కురుస్తున్నాయని అన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం వరదల సమయంలో ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు.

వరద పరిస్థితుల పై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, ప్రజలకు ఎక్కడ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వరద సహాయక చర్యలు చేపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయల చొప్పున ప్రభుత్వం విడుదల చేసిందని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా విడుదల చేస్తామని అన్నారు.




వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని అన్నారు. వరద సహాయక చర్యల్లో పోలీసు యంత్రాంగం సహకారం పూర్తిస్థాయిలో తీసుకోవాలని అన్నారు. రోడ్ డ్యామేజ్, క్యాజ్ వే ల డ్యామేజ్, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ల డ్యామేజ్ ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. వైద్యపరంగా అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు, సిబ్బందికి ఎటువంటి సెలవులు ఇవ్వరాదని, సెలవుల్లో ఉన్న వారిని రీకాల్ చేయాలని మంత్రి తెలిపారు. ఉమ్మడి జిల్లాలకు ఒక ప్రిన్సిపల్ కార్యదర్శి స్థాయి అధికారిని నియమించి, పర్యవేక్షణ చేస్తున్నట్లు అన్నారు. ఎక్కడ అనుకోని సంఘటనలు జరిగిన ఎస్డిఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్ బృందాలను ప్రాపర్ గా వినియోగించాలన్నారు. వచ్చే వరద పరిస్థితి ముందుగా తెలుసుకుంటే, నష్ట నివారణ చర్యలు పకడ్బందీగా చేపట్టవచ్చని అన్నారు. ప్రభుత్వం ఎట్టి పరిస్థితి నైనా ఎదుర్కొనడానికి సన్నద్ధంగా ఉందని తెలిపారు. కలెక్టర్ స్థాయిలో పరిష్కరించే సమస్యలు ఉంటే పరిష్కరించాలని, ఆపై ఉన్నతాధికారులకు పంపితే త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని మంత్రి అన్నారు.

సిఎస్ కే. రామ కృష్ణారావు మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచన ప్రకారం మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిందని అన్నారు. మిగిలిన ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపిందని అన్నారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

జిల్లాలో కలెక్టర్ వద్ద ఉన్న డిజాస్టర్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సీఎస్ సూచించారు. వరద అంచనా వేస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా అధికారులు పనిచేయాలని సిఎస్ ఆదేశాలు జారీ చేశారు.

ఉధృతంగా ప్రవహించే వాగులు, చెరువుల సమీపంలో గల రోడ్లు, కల్వర్టు , వంతెనలను మూసి వేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో కొన్ని కాలనీ లలో ఇండ్లకు నీళ్లు వచ్చే అవకాశం ఉందని, అక్కడ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, ప్రజల అవసరమైతేనే బయటకు రావాలని అన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో మంగళవారం 49%ఎఎ% వర్షపాతం నమోదైందని, వెంకటాపురం, మంగపేట లో హెవీ వర్షపాతం 160%ఎఎ% నమోదైందని, మంగపేట లోతట్టు ప్రాంతం కమలాపురంలో వర్షం నీరు రావడం జరిగిందని తెలిపారు. 45 నిమిషాలలో నీరును క్లియర్ చేయించడం జరిగిందనీ అన్నారు. జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో ముందస్తు సన్నద్ధతో యంత్రాంగం ఆసాంతం అప్రమత్తంగా ఉన్నట్లు వివరించారు.


ఈ సమావేశంలో ఇరిగేషన్ సి ఈ కుమార స్వామి, జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. గోపాల్ రావు, ఇతర తదితరులు పాల్గొన్నారు.

## మల్టి సర్వీసెస్ డే కేర్ సెంటర్ ప్రారంభించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 14 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో నూతనంగా సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ ను గురువారం రోజున వ్యవసాయ చేనేత శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావ్ ప్రారంభించారు ఖమ్మం పట్టణంలోని రెడ్ క్రాస్ సొసైటి కార్యాలయంలో సీనియర్ సిటిజన్ డే కేర్ సెంటర ను వ్యవసాయ చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రారంభ కార్యక్రమంలో ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాకు ఒక డేకేర్ సెంటర్ చొప్పున ఏర్పాటుకు సహకరిస్తుందని సీనియర్ సిటిజన్ లకు ఈ సంస్థలో సభ్యత్వం ద్వారా ఆరోగ్య పరమైన ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. ప్రతి రోజు డాక్టర్ల ద్వారా ఆరోగ్య విషయాలపై చెకప్ చేసుకునే అవకాశం వుంటుందని ఉచితంగా మెడిసిన్ కూడా పొందవచ్చని పగలు పూట అల్పాహారం తో పాటు లైబ్రరీ క్యారమ్స్ చెస్ వంటి సదుపాయాల ద్వారా ప్రయోజనం పొందాలని జిల్లా ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించు కోవాలన్నారు. ఖమ్మం జిల్లా రెడ్ క్రాస్ సొసైటి, జిల్లా సినియర్ సిటిజన్ డేకేర్ మల్టి సర్వీసెస్ సెంటర్ ఛైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ వయో వృద్ధుల కొరకు ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్మాణం కోసం 1 కోటి రూపాయల ప్రభుత్వం సహాయం కోరగా మంత్రి స్పందిస్తూ నిధులు విడుదల చేస్తానన్నారు. ప్రస్తుతం డేకేర్ సెంటర్ కు నిధులు కోరగా స్పందిస్తూ జిల్లా సంక్షేమ అధికారి రామ్ గోపాల్ రెడ్డితో ప్రపోజల్ తయారు చేసి ఇవ్వవల్సిందిగా తెలిపారు. డి హెచ్. యం. ఒ. కళావతి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కోసం జెరియాట్రిక్ వార్డును ఏర్పాటు చేయడానికి సుముఖత వ్యక్తం చేసారు, డే కేర్ సెంటర్ లో సీనియర్ సిటిజన్స్ కు ప్రతివారం మెడిసిన్స్ డాక్టర్ సౌకర్యం కల్పిస్తా అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో డే కేర్ సెంటర్ ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ సొసైటీ కు అభినందనలు తెలుపుతూ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకై సత్తుపల్లిలో ప్రభుత్వ స్థలాన్ని కేటాయిస్తానని తెలుపారు, డే కేర్ సెంటర్లోని సదుపాయాల్ని సీనియర్ సిటిజన్లు వుపయోగించు కోవాలని ఈ సందర్భంగా కోరారు. డే కేర్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా రెడ్ క్రాస్ సొసైటి ఛైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్ర మోహన్, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, కార్యవర్గ సభ్యులు బి. సూర్య ప్రకాశరావ్ మూలగుండ్ల శ్రీ హరి సాధినేని జనార్ధన్ రావ్ డాక్టర్ విజయలక్ష్మి ఎ. గోవర్ధన్ రావ్ జి. నాగేశ్వర్ రావ్ జల్ల వెంకటేశ్వర్లు జాన్ పుల్లయ్య జి. వెంకటేశ్వర్లు బానాల చారీ కే దాసు నరసయ్య మండవ వెంకటేశ్వర్లు సి. హెచ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాల నేపథ్యంలో పట్టిష్ట చర్యలు తీసుకోవాలి - రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 14 (ప్రజాబలం ప్రతినిధి)**వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాష్ట్రంలో అల్పపీడనం వల్ల కురిసే భారి నుంచి అతి భారీ వర్షాల వల్ల ఎక్కడ ప్రాణ నష్టం సంభవించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యూరియా నిల్వల పై సీఎస్ కే. రామ కృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2 రోజుల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు రాష్ట్రంలోనే కొన్ని ప్రాంతాలలో కురుస్తున్నాయని అన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం వరదల సమయంలో నష్ట నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు.

వరద పరిస్థితుల పై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, ప్రజలకు ఎక్కడ ఆస్తి నష్టం ప్రాణ నష్టం జర్గకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వరద సహాయక చర్యలు చేపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా విడుదల చేస్తామని అన్నారు.




వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని అన్నారు. వరద సహాయక చర్యల్లో పోలీసు యంత్రాంగం సహకారం పూర్తిస్థాయిలో తీసుకోవాలని అన్నారు.

సిఎస్ కే.రామ కృష్ణా రావు మాట్లాడుతూ, వాతావరణ శాఖ సూచన ప్రకారం తూర్పు, దక్షిణ ప్రాంతాలలో రెడ్ అలర్ట్ జారీ చేసిందని అన్నారు. మిగిలిన ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపిందని అన్నారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

జిల్లాలో కలెక్టర్ వద్ద ఉన్న డిజాస్టర్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సీఎస్ సూచించారు. వరద అంచనా వేస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా అధికారులు పనిచేయాలని సిఎస్ ఆదేశాలు జారీ చేశారు.

ఉధృతంగా ప్రవహించే వాగులు, చెరువుల సమీపంలో గల రోడ్లు, కల్వర్ట , వంతెనలను మూసి వేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో కొన్ని కాలనీ లలో ఇండ్లకు నీళ్లు వచ్చే అవకాశం ఉందని, అక్కడ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, ప్రజల అవసరమైతేనే బయటకు రావాలని అన్నారు.

రాష్ట్రంలో వర్షాలు పడుతున్న నేపథ్యంలో సాగు విస్తీర్ణం పెరుగుతుందని, రైతులకు అవసరమైన యూరియా నిల్వలు అందుబాటులో పెట్టాలని, ఎక్కడ ఎటువంటి లోటు పాట్లు ఉండకుండా చూసుకోవాలని అన్నారు.

# వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టర్లు, ఎస్పీలతో రెవెన్యూ, విపత్తుల నిర్వహణాశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్**





**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజ్‌గిరి ఆగస్ట్ 14:**వరద సహాయక చర్యలకు జిల్లాకు రూ. కోటి మంజూరు


ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక సీనియర్ అధికారులు

సెలవుల్లో ఉన్న అధికారుల, సిబ్బంది వెనక్కు

భారీ వర్షాలు, సహాయక చర్యలపై కలెక్టర్లు, ఎస్పీలతో రెవెన్యూ, విపత్తుల నిర్వహణాశాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్

రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ. గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ





మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి గురువారం నాడు సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గడచిన 24 గంటల్లో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాబోయే 24 గంటల్లో రెడ్ అలెర్ట్‌గా ఉన్నమెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లను అప్రమత్తం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలు విడుదల చేశామని అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు.

సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.

రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు.

ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యంగా హైదరాబాద్ నగరంతో పాటు జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టరు మను చౌదరి, జిల్లా డిసిపి పద్మజా, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ పాల్గొన్నారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ నిన్నటి నుండి జిల్లా తక్కువ వర్షపాతం నమోదయ్యిందని, జిల్లాలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం తో పాటుఈరోజు జిల్లాలో పాఠశాలలకు సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. ఆర్ అండ్ బి, ఇరిగేషన్, మెడికల్, పోలీస్, మత్స్య, తదితర శాఖ అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు.

# ప్రజల కోసం పనిచేస్తే తప్పుడు కేసులు పెట్టి, పైశాచిక ఆనందం పొందిన మాజీ ఎమ్మెల్యే.

**ఎనిమిదేళ్ల సుదీర్ఘ పోరాటంలో చివరికి న్యాయమే గెలిచిందన్న రంగు వెంకటేశం గౌడ్.**

**శ్రీపాద ఎల్లంపల్లి పేస్ -2 బ్లాస్టింగ్ కేసు కొట్టి వేస్తూ న్యాయస్థానం గురువారం తీర్పు.**

**వేములవాడ మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్ కు వేములవాడ న్యాయస్థానంలో భారీ ఊరట.**



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** ప్రజల సంక్షేమం కోసం పనిచేసినందుకు తప్పుడు కేసుల్లో జైలు పాలయ్యానని, వేములవాడ మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం గౌడ్ తన ఆవేదనను వ్యక్తం చేశారు. గురువారం రోజున ఈ కేసులో వేములవాడ సివిల్ కోర్టు న్యాయస్థానం తీర్పు వెల్లడించింది. 8 సంవత్సరాల పాటు న్యాయ పోరాటం చేసి, కోర్టుల చుట్టూ తిరిగిన రంగు వెంకటేశం గౌడ్ కు తాజాగా న్యాయస్థానం అనుకూలంగా తీర్పు ఇచ్చింది. సరియైన ఆధారాలు లేకపోవడంతో వేములవాడ సివిల్ కోర్టు న్యాయమూర్తి గురువారం కేసును కొట్టివేస్తున్నట్లు ప్రకటించారు. ఈ తీర్పుతో ఆయన అనుచరులు హర్షం వ్యక్తం చేశారు. 2017 సంవత్సరంలో వేములవాడ ఎంపీపీగా పనిచేసిన రంగు వెంకటేశం గౌడ్ ప్రజల అవసరాల దృష్ట్యా వట్టెంల- నమిలి గుండుపల్లి శివారులో ఉన్న ఎల్లంపల్లి శ్రీపాద ఫేస్ -2 కాల్వలోని వరద నీటిని విడుదల చేయించారు. అయితే ఈ చర్యను జీవించుకోలేకపోయినా అప్పటి వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు, తన అధికారాన్ని ఉపయోగించి, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి మావోయిస్టులపై పెట్టే కేసుల మాదిరిగా తనపై తప్పుడు కేసులు పెట్టించినట్లు వెంకటేష్ గౌడ్ ఆరోపించారు. ఈ కేసుల నేపథ్యంగా 45 రోజులు అన్యాయంగా జైల్లో గడిపిన ఆయన, తాను అనుభవించిన ఆవేదనను గుర్తుచేసుకున్నారు. న్యాయ వ్యవస్థ పై నమ్మకం ఉండకపోతే ఈరోజు ఈ తీర్పు నన్ను న్యాయంగా నిరూపించేది కాదు అని ఆయన భావోద్వేగంగా మాట్లాడారు. తప్పుడు ఆరోపణల వల్ల తన కుటుంబానికి, ఆర్థిక పరిస్థితికి తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. గురువారం తీర్పుతో న్యాయమే గెలిచిందని ఆయన పేర్కొంటూ వ్యక్తిగత కక్షలు రాజకీయాల్లో ఎలా, ప్రజా సేవకులకు అడ్డంకులు సృష్టిస్తున్నాయి ఈ ఘటన ఉదాహరణ అని అన్నారు. బయటకు మచ్చలేని నాయకుడిగా చలామణి అయి పౌరసత్వ వివాదంలో దేశ అత్యున్నత న్యాయస్థానాలను, భారతదేశ చట్టాలను మోసగించిన మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు జైలు శిక్ష అనుభవించేలా న్యాయస్థానాలు తీర్పులు ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 8 సంవత్సరాల సుదీర్ఘ న్యాయపోరాటంలో తన వెన్నంటి ఉన్న అనుచరులు, కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు, ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# స్వాతంత్ర్య దినోత్స వేడుకలకు సర్వం సిద్దం..

**జాతీయ జండాను ఆవిష్కరించనున్న వైద్య, ఆరోగ్యశాఖ మాత్యులు సి.దామోదర రాజనర్సింహా.**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ ను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయడం జరిగిందని, ఈ సందర్భంగా సిబ్బంది పరేడ్ ప్రాక్టీస్ ను ఎస్పీ పరిశీలించారు,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరేడ్ గ్రౌండ్స్ ను జాగిలాలతో, బాంబ్ స్క్వాడ్లతో తనిఖీలు చేయిస్తూ అన్నిరకాల భద్రతపరమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ సి.దామోదర రాజనర్సింహా ప్రధాన అతిథిగా హాజరై జాతీయ జండాను ఆవిష్కరించనున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ వివరించారు.

# ఈషా గ్రామోత్సవం పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ఆటలు సామరస్యాన్ని, ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని పెంపొందిస్తాయని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు,ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామోత్సవం వేడుకకు సంబంధించిన వాల్‌పోస్టరును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆవిష్కరించారు,ఈశా ఫౌండేషన్ గత మూడు సంవత్సరాలుగా గ్రామోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఈశా ఫౌండేషన్ సభ్యులు తెలిపారు,గ్రామీణ ప్రాంతాల్లో ఆటల ద్వారా వినోదంతో పాటు,అంతరించిపోతున్న సంప్రదాయ కళల పునరుద్ధరణే లక్ష్యంగా గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు,గ్రామీణ ప్రాంతాల క్రీడలను ప్రోత్సహించడానికి ఈనెల 23 తేదీన సంగారెడ్డి అంబేద్కర్ మైనదానంలో పురుషులకు వాలీబాల్, మహిళలకు త్రోబాల్ పోటీలను నిర్వహిస్తున్నారు,14 సంవత్సరాలు పురుషులకు,13 నుండి 21 పైబడి ఉన్న మహిళలు అర్హులని తెలిపారు,గెలుపొందిన వారికి నగదును అందజేయనున్నారు,కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు,ఈషా వాలెంటరస్ పవన్ కుమార్ , సుభాన్, మనోజ్, జీవి శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, విఠల్, మోహన్ , సుమలత , భాను, లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.




# ఎస్సైని సన్మానించిన ముదిరాజ్ యువ నాయకుడు రమేష్

**ప్రజాబలం కొల్చారం మండలం ఆగస్టు 14**మెదక్ జిల్లా కొల్చారం మండలం నూతన ఎస్సై మహమ్మద్ మొహీనుద్దీన్ ను ముదిరాజ్ యువకులు గురువారం మర్యాదపూర్వకగా కలిశారు ఈ సందర్భంగా ఎస్సై మహమ్మద్ మొహీనుద్దీన్ ను వెంకటాపూర్ ముదిరాజ్ యువకులు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈకార్యక్రమంలో ముదిరాజ్ యువ నాయకులు రమేష్ ముదిరాజ్ ఏగొండ ముదిరాజ్ కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# మరో 24 గంటలు జాగ్రత్తగా ఉండాలి...

**భారీ వర్షాల వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు.**

**మంత్రులు పొంగులేటి, తుమ్మల,సీ.ఎస్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుతో కలిసి గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు ఆయా జిల్లాల కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్ లు, ఎస్పీలతో వరద పరిస్థితులపై సమీక్ష జరిపారు. భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా అన్ని జిల్లాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించడం జరిగిందన్నారు,అవసరమైన చోట ఈ నిధులను వెచ్చించాలని, ఇంకనూ అవసరమైతే నిధులు కేటాయిస్తామని, నిధుల సమస్య ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు,గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ, మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్చలు తీసుకోవాలన్నారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు,సెలవులో ఉన్న అధికారులు,సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని,వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు,లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. రైల్వే లైన్లు లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు,అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు,చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. వర్షాలకు విద్యుత్ వైర్లు తెగిపోయినట్లైతే, తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని, రోడ్లు తెగిపోయిన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా ట్రాఫిక్ అంతరాయం లేకుండా, సాధారణ జన జీవనానికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని,తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ భారీ వర్ష పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు,ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో సాధారణ స్థాయిలోనే వర్షాలు కురుస్తున్నాయని, గురువారం ఉదయం సగటున 3.9 ఏం .ఏం వర్షపాతం నమోదైందని మంత్రులు,సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, అయినప్పటికీ రానున్న 24 గంటల పాటు భారీ వర్ష సూచన దృష్ట్యా అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశామని, ఎలాంటి పరిస్థితి తలెత్తిన సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది సన్నద్ధమై ఉన్నారని తెలిపారు. ఇప్పటికే అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేశామని, ముందస్తుగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు గురువారం సెలవు ప్రకటించినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల ల ప్రభుత్వ అధికారులు సిబ్బంది అందరూ కార్యస్తానాలలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు,జిల్లాస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కంట్రోల్ రూమ్ గురించిన సమాచారం విస్తృతస్థాయిలో ప్రచారం చేసి ప్రజలకు ఎక్కడైనా వర్షాల కారణంగా ఇబ్బందులు సమస్యలు తలెత్తిన వెంటనే కంట్రోల్ రూమ్ 08455 276155 కు ఫోన్ చేసి చెప్తే సమస్య పరిష్కరించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ముందు జాగ్రత్తగా నారాయణఖేడ్ జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని రోడ్డు సౌకర్యం సరిగా లేని మారుమూల ప్రాంతాలకు చెందిన గర్భిణీ స్త్రీలను ముందు జాగ్రత్తగా ఆసుపత్రులకు తరలించి సాంద్ర చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు,రెవెన్యూ, విద్యుత్ నీటిపారుదల శాఖ వైద్య ఆరోగ్యశాఖ పోలీస్ శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ పరిస్థితులు తక్షణ పరిస్థితులకు అనుగుణంగా సహాయక చర్యలు చేపట్టడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్ , సంబంధిత శాఖ ల అధికారులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తులలో ప్రజల రక్షణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధం... కలెక్టర్ రాహుల్ రాజ్



**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజాబలం ఆగస్టు 14/** వరద ప్రవాహక ప్రాంతాల కాజ్వే కల్వర్టు దగ్గర పటిష్ట పోలీస్ భద్రత జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, రాహుల్ రాజ్ జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు వాతావరణం ప్రతికూల ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయి అన్న హెచ్చరికల మేరకు అప్రమత్తమైన జిల్లా యంత్రాంగంజిల్లా పాలన అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు బిజీ హవేలి ఘన్పూర్ మండలం ధూప్ సింగ్ తండా లో లెవెల్ కాజ్వే, పోచారం డ్యామును సందర్శించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు,ప్రకృతి విపత్తులలో ప్రజల రక్షణకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు,గురువారం హవేలీ ఘన్పూర్ మండలం ధూప్ సింగ్ తండా, పోచారం డ్యామును జిల్లా పాలన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ అప్రమత్తతే శ్రీరామరక్ష సహాయక చర్యల్లో జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని ప్రజలెవరు ఆందోళన చెందాల్సిన పనిలేదని , సుమారు మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టిన ధూప్ సింగ్ తండా లో హై లెవెల్ బ్రిడ్జి పనులు వర్షాబా ప్రభావంతో ప్రస్తుతం ఆగిపోయిన పనులను ప్రారంభించి నిర్మాణం పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు,జిల్లాలో ప్రస్తుత వాతావరణ పరిస్థితి నిర్మానుష్యంగా ఉందని ఎటువంటి ప్రతికూల ప్రభావ పరిస్థితులతో విపత్తుల సంభవించినసమర్థవంతంగా ఎదుర్కోవడానికి యంత్రాంగం సంసిద్ధంగా ఉందని తెలిపారు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరద ప్రవాహ ఉధృతి ఉన్నప్పుడు వాగులు చెరువులు దాటడం చేయరాదని భారీ కేడ్లు ఏర్పాటు చేసి పోలీస్ యంత్రాంగంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారురెవెన్యూ వ్యవసాయ,పోలీస్,ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉంటూ పరిస్థితులను బేరీజు వేసుకొనిసంసిద్ధతలో భాగంగా పటిష్టచర్యలు తీసుకుంటున్నామన్నారు,జిల్లాలో వరదలకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చిన ఎదుర్కునేందుకు 10 మంది సభ్యులతో 01 ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందం జిల్లా అధికారులతో సిద్ధంగా ఉన్నామని, ప్రజల రక్షణకు కావలసిన పరికరాలు అందుబాటులో పెంచడం జరిగిందని, పోలీసు అధికారులకు శిక్షణ అందించడం జరిగిందని, ప్రస్తుత పరిస్థితుల్లో జిల్లాలో వర్షపాత నమోదును దృష్టిలో పెట్టుకుని వర్షాలు సాధారణ స్థాయికి వచ్చేవరకు యంత్రాంగం పనిచేస్తుందని కలెక్టర్ వివరించారు. జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో పోలీసు యంత్రాంగం ప్రజలకు రక్షణ కల్పించడంలో సమర్థవంతంగా పనిచేస్తుందని అధిక వర్షాలు వల్ల వాగులు చెరువులు ఉన్న దగ్గర పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ఎవరిని కూడా ఆ ప్రాంతాలకు వెళ్లకుండా చూస్తున్నామన్నారు. పోలీస్ హెడ్ క్వార్టర్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు,జిల్లా కలెక్టర్ ఇతర జిల్లా అధికారుల సమన్వయంతో పనిచేస్తున్నామని వివరించారు.అనంతరం పోచారం డ్యాం సందర్శించి నీటి ప్రవాహ ఉధృతి నీటిమట్టం వివరాలను తెలుసుకున్నారు,ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ ఈ నరసింహులు, ఇతర పోలీసు అధికారులు సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పులిచింతల ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద

సూర్యాపేట. పులిచింతల ప్రాజెక్టుకు వరద పోటు కొనసాగుతోంది. 11 గేట్లు ను నాలుగు మీటర్ లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసారు. ఇన్ ఫ్లో: 3,45,381 క్యూసెక్కులు. అవుట్ ఫ్లో: 3,63,339క్యూసెక్కులు. పూర్తిస్థాయి నీటిమట్టం: 175.00 అడుగులు . ప్రస్తుత నీటిమట్టం: 171.061అడుగులు. పూర్తిస్థాయి నీటి నిలువ సామర్థ్యం: 45.77 టీఎంసీలు. ప్రస్తుత నీటి నిలువ సామర్థ్యం : 39.8835 టీఎంసీలు. పవర్ జనరేషన్: 16,600 క్యూసెక్కులు. లీకేజీ ద్వారా:400 క్యూసెక్కులు.

# జాతీయ రహదారిపై బైఠాయించిన ప్రజలు

## ఆగిపోయిన వాహనాలు

## అవస్థలు పడిన ప్రజలు



సిల్వర్ జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న గ్రామస్తులు

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 14 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** అల్లాదుర్గం మండల పరిధిలోని సిల్వర్ గ్రామపంచాయతీ శివారులో 161 వ జాతీయ రహదారిపై, జరిగిన రోడ్డు ప్రమాదానికి అధికారుల పనితీరే కారణమంటూ, సిల్వర్ గ్రామస్తులు బుధవారం సాయంత్రం ఆందోళనకు దిగారు, జాతీయ రహదారిపై ఆగి ఉన్న ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో, ఆటోలోని 5,మందికి గాయాలకు గురికాగా, ఒకరు మృతి చెందగా, మరో నలుగురుని చికిత్స నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుండి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, విషయం తెలుసుకున్న గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకొని, అధికారుల తీరుపై ఆగ్రహం చెందుతూ జాతీయ రహదారిపై బైఠాయించి, నిరసన వ్యక్తం చేశారు, రోడ్డుపై తరచు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, నివారణ చర్యలు తీసుకోవాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన, పట్టించుకోకపోవడంతో, మరోమారు రోడ్డు ప్రమాదం జరిగిందని, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు, ప్రజలు జాతీయ రహదారిపై రెండు గంటలకు పైగా బైఠాయించడంతో, అటు నుంచి వచ్చిన వాహనాలు ఎక్కడివి అక్కడే ఆగిపోవడంతో, వాహనదారులు ప్రజలు పాట్లు పడాల్సి వచ్చింది, విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, ప్రజలకు నచ్చజెప్పి ధర్నాను విరమింప చేశారు, రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారు, చికోడు గ్రామానికి చెందిన పోచయ్య, మూసాపేట్ కు చెందిన ప్రవీణ్, పొడిచన్ పల్లికి చెందిన గోపాల్, అరికల గ్రామానికి చెందిన అంజయ్య, అప్పాజీపల్లికి చెందిన బాలయ్యలు ఉన్నారు, గాయపడిన వీరిని చికిత్స నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా, ఓ వ్యక్తి మృతి చెందాడు..



ప్రజలు ధర్నాతో జాతీయ రహదారిపై ఆగిపోయిన వాహనాలు

# ఘనంగా ముత్యాలమ్మ తల్లి బోనాలు ప్రారంభం

## సర్కారు బోనమెత్తిన రామన్నపేట తాజా మాజీ సర్పంచ్... గోదాసు శిరీష పృథ్వీరాజ్.....




**రామన్నపేట ప్రజాబలం ప్రతినిధి:** రామన్నపేట మండల కేంద్రంలో ముత్యాలమ్మ బోనాల ఉత్సవాలను ప్రారంభించిన స్థానిక మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ ...

సర్కారు బోనంను వ్యాప ఆకులు పసుపు, కుంకుమలతో అలంకరించుకుని డప్పులతో ఊరేగింపుగా తీసుకువెళ్లి ముత్యాలమ్మ తల్లి కి నైవేద్యంగా సమర్పించి బోనాల ఉత్సవాలను ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రామన్నపేట పట్టణ ప్రజలను ఆర్థికంగా, సుఖ,సంతోషాలతో, ఆయు ఆరోగ్యాలతో ఉంచాలని ముత్యాలమ్మ తల్లి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నకిరేకంటి మొగులయ్య, ఆకవరపు మధుబాబు.బేకం నిఖిల్ స్వామి ,మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్,ఎండి రెహాన్ వనం చంద్రశేఖర్ సాల్వేర్ రోజా లింగం ,మాజీ వార్డు సభ్యులు లెంకల జ్యోతి ప్రవీణ్ మిర్యాల ప్రమీల మల్లేష్ గొలుసుల ప్రసాద్, లగోని యాదయ్య ఎండి నాసర్ ఏటెలి సునీత శ్రీనివాస్, కొమ్ము సుస్మిత శేఖర్ బడుగు రఘు గాదె నరేందర్ పుర ప్రముఖులు గోదాసు సుగ్రీవులు బందెల రాములు,గర్కా సత్యనారాయణ వీరమల్ల వెంకటయ్య, కందుల హనుమంతు, వనం బిక్షపతి, లవణం ఉపేందర్, గోదాసు శ్రీమాన్ నారాయణ శివరాత్రి రమేష్ దండుగుల సమ్మయ్య బాలగోని మల్లయ్య గాదె మల్లయ్య ,బొడ్డు సాలయ్య, గంగపురం యాదయ్య, గంగపురం వెంకటయ్య మేడి శంకర్ పాండురంగ చారి, ఊటుకూరి శ్రీను గోదాసు శీను సైదాచారి పల్లపు సమ్మయ్య లవణం సాయి గురుకు శివ కొక్కు అజయ్ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్న హంసిని,ధార్మిక లిటిల్ జూనియర్ స్కూల్స్





**వేములవాడ ఆగస్టు 15 ( ప్రజాబలం దినపత్రిక)**వేములవాడ పట్టణంలోని ముందస్తుగా కృష్ణాష్టమి జన్మదిన వేడుకలను హంసిని,ధార్మిక లిటిల్ జీనియస్ స్కూల్ లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నరాల సంతోష్ మాట్లాడుతూ శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలు జరుపుకోవడం అనేది మామూలు విషయం కాదని మా పాఠశాల సంబంధించిన విద్యార్థిని విద్యార్థులతో జరుపుకోవడం ఆనందంగా ఉందని, విద్యార్థులు శ్రీకృష్ణుడి, గోపిక ల సాంప్రదాయ వేషధారణలో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొనడం జరిగిందని, భావి తరాలకు మన పండగలను అందించాలని ఈ విధంగా విద్యార్థుల తో మమేకమై జరుపుకోవడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రకృతి విపత్తులలో ప్రజల రక్షణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నాం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 :** వాతావరణ శాఖ సూచన మేరకు రాబోవు 2 రోజులలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజల రక్షణ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని మంచిర్యాల పట్టణం తిలక్ నగర్ ప్రాంతంలో గల చెరువును డి.సి.పి.ఎ.భాస్కర్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...భారీ వర్షాల నేపథ్యంలో వరద పరిస్థితులను ఎదుర్కొనేందుకు,ప్రజల రక్షణ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు.జిల్లాలోని కాజ్ వేలు,వాగులు,నదుల వద్దకు ప్రజలు ఎవరు వెళ్లకుండా పోలీస్, రెవెన్యూ,పంచాయతీ శాఖల అధికారుల సమన్వయంతో బందోబస్తు ఏర్పాటు నిర్వహిస్తున్నామని,లోతట్టు,వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను వరద పరిస్థితుల దృష్ట్యా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో వరదలకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చిన ఎదుర్కొనేందుకు 90 మంది సభ్యులతో 3 ఎస్.డి.ఆర్.ఎఫ్.బృందాలు,జిల్లా అధికారులతో సిద్ధంగా ఉన్నామని, ప్రజల రక్షణకు కావలసిన పరికరాలు అందుబాటులో పెంచడం జరిగిందని,పోలీస్ అధికారులకు శిక్షణ అందించడం జరిగిందని,గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచామని తెలిపారు. ప్రభుత్వ సూచన మేరకు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని,జిల్లాలోని పాఠశాలలకు గురువారం సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు.జిల్లాలో ప్రాణ నష్టం,పశు నష్టం,ఆస్తి నష్టం జరగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, ఉన్నతాధికారుల మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజల రక్షణకు కృషి చేయాలని తెలిపారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 14** మందమర్రి పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ షబ్బీర్ అలీ ఇటీవల మృతి చెందారు గురువారం అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు, ఆటో యూనియన్ మందమరి పట్టణ గౌరవ అధ్యక్షులు బండి సదానందం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి 50 కిలోల రైసు బ్యాగ్ తో పాటు రెండువేల ఐదు వందల ఇరవై ఒక్క రూపాయల నగదును అందించారు. ఈ సందర్భంగా బండి సదానందం మాట్లాడుతూ ఎల్లవేళలా ఆటో యూనియన్ కు అండదండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షులు మొయ్య రాంబాబు, మాజీ గౌరవ అధ్యక్షులు రాగిడి రామ్ రెడ్డి, యూనియన్ నాయకులు బత్తిని రాజేశం, సాగర్ యాదవ్, తోటరాజు, పంబాల శ్రీనివాస్ ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ పాల్గొన్నారు.




# మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి

## -తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 14:దేశం కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు తమ ప్రాణాలను, జీవితాలను త్యాగం చేశారని అటువంటి మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని మండల తహశీల్దార్ పనకంటి సతీష్ కుమార్ తెలిపారు. పట్టణానికి చెందిన మాజీ ఆర్మీ జవాన్, ప్రస్తుతం సింగరేణి ఏరియా ఎస్ అండ్ పిసి ఉద్యోగి అయినా రాజేష్ పిహేల్వాన్ స్వయంగా రచించిన రెండు పుస్తకాలను గురువారం తహశీల్దార్ కార్యాలయంలో మండల తహశీల్దార్ సతీష్ కుమార్ కు బహుకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ, ఆర్మీ జవాన్ గా దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహించి, కార్గిల్ యుద్ధంలో సైతం పాల్గొని, నేడు తరగని అదే దేశభక్తితో ప్రజలందరూ దేశం కోసం దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల జీవిత చరిత్రలు తెలుసుకొనేలా, ప్రతి ఒక్కరిలో దేశంపై అభిమానం కలిగేలా తన రచనలతో స్ఫూర్తి కలిగించడం అభినందనీయమని కొనియాడారు. కాగా రాజేష్ పిహేల్వాన్ 19 సంవత్సరాలు ఆర్మీ జవాన్ గా దేశానికి సేవలందించి, కార్గిల్ పోరులో దేశానికి తన సేవలు అందించారు. అదేవిధంగా గత 16 సంవత్సరాలుగా సింగరేణి ఏరియాలోని ఎస్ అండ్ పిసి విభాగంలో విధులు నిర్వహిస్తూనే, ప్రజల్లో దేశం పై అభిమానం కలిగేలా రచనలు చేయడంతో పాటు స్వయంగా దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న వారి జీవిత చరిత్రలు అందరికి తెలిసేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తనలోని దేశభక్తిని అక్షర రూపంగా మారుస్తూ, దేశభక్తి ఉట్టి పడేలా ఐదు పుస్తకాలు రచించాడు. నేడు మండల తహశీల్దార్ సతీష్ కుమార్ కు తాను రచించిన ఐదు పుస్తకాలు నుండి రెండు పుస్తకాలు. బూంద్ బూంద్ ఖూన్ దే గయే, భారత్ మాతా కీ గోద్ మే అను తాను రచించిన రెండు పుస్తకాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో రాజేష్ పిహేల్వాన్ సతీమణి రాణి పిహేల్వాన్ పాల్గొన్నారు.

# రానున్న 24 గంటలు అత్యంత కీలకం

## రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి 14 : వచ్చే 3 రోజులలో రానున్న 24 గంటలు అత్యంత కీలకమని రాష్ట్ర రెవెన్యూ,విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ఇతర ఉ న్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు,పోలీసు ఉన్నతాధికారులతో వర్ష పరిస్థితులలో చేపట్టవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ... వాతావరణ సూచన మేరకు వచ్చే 3 రోజులలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురువనున్న నేపథ్యంలో రానున్న 24 గంటలు అత్యంత కీలకమైన సమయమని,ప్రజల రక్షణ దిశగా అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని,ముఖ్యంగా లోతట్టు, వరద ప్రభావితం ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం ఏర్పాటు చేయాలని తెలిపారు.శిథిలావస్థలో ఉన్న భవనాలలో నివసించే వారిని వెంటనే తరలించాలని,వాగులు, నదులు ఉధృతంగా ప్రవహించే సమయంలో ప్రజలను, వాహనదారులను అటువైపుగా వెళ్లకుండా అడ్డుకొని సిబ్బందితో పహారా ఉండాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని, రహదారులు, కల్వర్టులు దెబ్బతింటే ఆ ప్రాంతంలో ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని, వైద్య సిబ్బంది వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రాణ నష్టం,ఆస్తి నష్టం,పశు నష్టం జరగకుండా జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. భారీ వర్షాలు నేపథ్యంలో సహాయ చర్యల నిమిత్తం ప్రతి జిల్లాకు కోటి రూపాయలు విడుదల చేయడం జరిగిందని,ఉమ్మడి జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు.సెలవులలో ఉన్న అధికారులు,సిబ్బందిని సెలవులు రద్దు చేసి వెనక్కు పిలిపించాలని,రైల్వే లైన్లు, లో లెవెల్ వంతెనలు,కాజ్ వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారచి వర్షం నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, లో లెవెల్ వంతెనల వద్ద పోలీసు సిబ్బందిని నియమించి బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజారక్షణ దిశగా చర్యలు తీసుకుంటున్నామని,అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు.మంగళవారం రాత్రి జిల్లాలోని భీమిని,కన్నేపల్లి, తాండూర్,బెల్లంపల్లి మండలాలలో కురిసిన భారీ వర్షాల కారణంగా వాగులు, ఒర్రెలు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో 5 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు.రైల్వే అండర్ పాస్ పూర్తిగా నీళ్లతో నిండడం వల్ల భారీ గేట్లు ఏర్పాటు చేసి బందోబస్తు చర్యలు చేపట్టిన జరిగిందని, జన్నారం లోని నీటి కుంట గండి పడటంతో పునరుద్ధరణ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రజల ప్రాణ,పశు నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల తక్షణ సహాయం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటున్నామని తెలిపారు.వర్షాల కారణంగా పంట నష్టానికి నిబంధనల ప్రకారం రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 90 మంది సభ్యులతో కూడిన 3 ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలు, రక్షణ పరికరాలతో తక్షణ సహాయం కోసం సిద్ధంగా ఉన్నామని తెలిపారు.లోలెవెల్ కాజ్ వేల వద్ద ప్రజలు వెళ్లకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా యంత్రాంగం రాబోవు మూడు రోజులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి అప్రమత్తత చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి.ఎ.భాస్కర్,జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పండంటి పాపకు అంబులెన్స్ లోనే జన్మనిచ్చిన తల్లి.

## తల్లి, కూతురు క్షేమం.



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, చందుర్తి, ( ప్రజాబలం ), గురువారం రోజున చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన టి.శిరీష (22) అనే మహిళకు ఆకస్మికంగా ప్రసవ వేదనలు మొదలయ్యాయి. ఆమె కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం అందించగా స్పందించిన అంబులెన్స్ సిబ్బంది గర్భిణీ మహిళను ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలోనే అంబులెన్స్ లోనే సురక్షితంగా ఆడ పాపకు జన్మనిచ్చింది. ఎమర్జెన్సీ మెడికల్ సిబ్బంది మాలావత్ గణేష్, పైలట్ పతంగి మహేష్, తక్షణమే వైద్య సేవలు అందించి తల్లి, శిశువును క్షేమంగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తల్లి, కూతురు ఆరోగ్యంగా ఉన్నారని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ సంఘటనపై సనుగుల గ్రామస్తులు అంబులెన్స్ సిబ్బందిని అభినందించారు.

# కుమ్మర శాలివాహన ప్రజాపతి ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన మాజీ డిజిపి జె పూర్ణచంద్రరావు



ఖమ్మం ప్రతినిధి (ప్రజాబలం) ఖమ్మం కొలిచలం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఖమ్మంలో శ్రీ రాజ రాజేశ్వరి ఏసి కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించిన కుమ్మర శాలివాహన ప్రజాపతి ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ డిజిపి జె పూర్ణచంద్రరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ విదేశాలల్లో ఉండి కూడా కులం అభివృద్ధి కోసం పాటుపడుతూ కులం కి చేస్తున్న సేవలను గుర్తిస్తూ కొలిచలం పూర్ణ చంద్రరావు ను మరియు వారి కుటుంబ సభ్యులు ని అభినందించటం జరిగింది ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ డిజిపి పూర్ణచంద్రరావు మరియు కొలిచలం బ్రహ్మయ్య కుటుంబ సభ్యులను శ్రీ మొల్లమాంబ కుమ్మర సంఘం వారు ఘనంగా సన్మానించడం జరిగింది గ్రూప్ 1 ఉద్యగం సాధించిన సంగెపు లక్ష్మి సాహితి ని మట్టిమనుషులు ఎడిటర్ నరసింహ ను టీవీ మూవీ ఆర్టిస్ట్ దరిపల్లి కోటయ్య ను దరిపల్లి వీరబాబు ను సన్మానం చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో సంగెపు సూర్యారావు మల్లెల రామనాథం బాడిషా శంకర్రావు గుమ్మడిదల సుబ్బారావు కోడూరి వీరకృష్ణ మాజీ



ఎంపీపీ పొనుగోటి రత్నాకర్ వసంత రావు కొలిచలం గీత శ్రీ మొల్లమాంబ కుమ్మరి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చిలివేరు జనార్దన్ ప్రధాన కార్యదర్శి దరిపల్లి చంద్రశేఖర్ యువజన విభాగం అండ్ కన్వీనర్ జిల్లా అధ్యక్షులు దరిపల్లి వీరబాబు ఖమ్మం టౌన్ కోశాధికారి బాడీశ హరీష్ జిల్లా ప్రచార కర్త దరిపల్లి మహేష్ టౌన్ ప్రచార కార్యదర్శి కొలిచలం శ్రీకాంత్ ,సోమనపల్లి వీరబాబు రూరల్ మండల అధ్యక్షులు సోమనపల్లి శ్రీనివాసరావు వైరా మండల అధ్యక్షులు గుమ్మడిదల వెంకట నారాయణ మధిర మండల అధ్యక్షులు సిలువేరు బుచ్చిరాములు మరియు మధిర కార్యవర్గ సభ్యులు తిరుమలయపాలెం మండల అధ్యక్షులు కొలిచలం స్వామి కూసుమంచి మండల అధ్యక్షులు సోమనపల్లి వెంకటేశ్వర్లు కారేపల్లి మండల అధ్యక్షులు ఊరుకోళ్ళ సైదులు గౌరవ సలహాదారులు దునుకు యాలాద్రి ఎల్ఐసి వెంకటేశ్వరరావు తెలంగాణ విద్యవంతులవేదిక నరేంద్ర బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పెరుగువేంకటరమణ అన్ని కుల సంఘాల నుంచి వచ్చినటువంటి ప్రముఖులు రాజకీయవేత్తలు మరియు బంధువులు మిత్రులు ఈ కార్యక్రమానికి హాజరై పెద్ద ఎత్తున విజయవంతం చేసినారు

# యాదవ రెజిమెంట్ కలశ యాత్రకు ఘన స్వాగతం పలికిన మేకల మల్లి బాబు యాదవ్

## స్వాగత కార్యక్రమంలో చిలకల వెంకట నరసయ్య నాగ సీతారాములు కెప్టెన్ జక్కుల శ్రీనివాస్ యాదవ్ కో కన్వీనర్ కిరణ్ కుమార్



ఇల్లందు ప్రతినిధి ఆగస్టు 14 (ప్రజాబలం) ఇల్లందు నియోజకవర్గం యాదవ రెజిమెంట్ ను పునరుద్ధరించాలని,యాదవులకు, జనాభాపరంగా యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు సమస్యలపై పోరాడాలని యాదవులను ఉద్దేశించి అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకలమల్లి బాబు యాదవ్ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య కెప్టెన్ జక్కుల శ్రీనివాస్ యాదవ్ ప్రోగ్రాం కన్వీనర్ సి కిరణ్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో బీహార్ లోని పాట్నా నుండి చేపట్టిన యాదవ రెజిమెంట్ కలశ యాత్ర కు కామేపల్లి మండలం పండితాపురం గ్రామం వద్ద అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ కామేపల్లి మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున మేళతాళాలతో యాదవ సాంప్రదాయ మైన గంగిరెద్దులాట కోలాట నృత్యం, పొడ పత్రపు బేరి నాదాలతో వందలాది మందితో భారీ ఎత్తున ఊరేగింపు ర్యాలీతో ఘనంగా స్వాగతం నిర్వహించారు. పండితాపురం నుండి ఇల్లందు మెయిన్ రోడ్ లోనే కొత్త లింగాల కోట మైసమ్మ గుడి వద్దకు చేరుకొని అక్కడ పూజా కార్యక్రమం నిర్వహించి తగాంతరం మహబూబాద్ జిల్లా సరిహద్దు డోర్నకల్ వరకు ర్యాలీ కొనసాగింది ర్యాలీలో మల్లి బాబు యాదవ్,కెప్టెన్ జక్కుల



శ్రీనివాస్ యాదవ్ తో పాటు కోలాటం లో పాల్గొని నృత్యం చేసి యాదవులను ఉత్సాహపరిచారు ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ 1962లో జరిగిన భారత్ చైనా యుద్ధంలో యాదవ రెజిమెంట్ కు సంబంధించి 114 మంది యాదవ సైనికులు వీర మరణం చెందారని అమరులైన వారి త్యాగాలను స్మరించి, గౌరవించకపోగా యాదవ రెజిమెంట్ ను రద్దు చేయడం చాలా దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు యాదవ రెజిమెంట్ ను పునరుద్ధరించాలని, ఆర్థికంగా చాలా వెనకబడి ఉన్న యాదవ కులాన్ని బిసి డి నుండి బిసి ఎ గా మార్చాలని, బీసీ కులాల్లో అత్యధికంగా ఉన్న యాదవులకు చట్టసభలలో తగిన ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు చిలకల వెంకట నరసయ్య,టిపిసిసి కార్యదర్శి, నాగ సీతారాములు యాదవ్, జక్కుల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి పోలేబోయిన శ్రీహరి రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు ఐక్యత తో మన డిమాండ్లు సాధించుకోవచ్చని, ఉత్తర భారత దేశంలో ఇతర బీసీ కులాలను కలుపుకొని యాదవులు రాజ్యాధికారాన్ని శాసిస్తున్నారని, అగ్రకులాల రాజకీయ చదరంగంలో, పావులుగా మారవద్దని, బీసీలలో అధిక సంఖ్య బలం ఉన్న మనమే శాసించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యాదవ్ విజన్ నిర్వాహకులు రాజశేఖర్ యాదవ్ నక్క మహేష్ యాదవ్ జోన బోయిన పాపయ్య, మంద నాగేశ్వరరావు దొంతబోయిన ఉపేందర్ అంగడాల నరసింహారావు కాకన బోయిన నాగేశ్వరరావు, మొరిమేకల కోటయ్య, కనక బండి విజయలక్ష్మి, మేకల నాగేశ్వరరావు రాయల వీరన్న, అడ్డగోడ ఐలయ్య, ఇమ్మడి తిరుపతిరావు, దేగల ఉపేందర్, తెల్లబోయిన రమణ, సత్తి వీరబాబు జక్కుల బ్రహ్మయ్య మేకల అశోక్ గడ్డం శ్రీనుమేకల మల్లికార్జునరావు బానోతు నరసింహ నాయక్, భూక్య నాగేంద్రబాబు కేతబోయిన రాంబాబు, కానబోయిన బిక్షం చిన్నబోయిన వీరబాబు సత్తి చిట్టిబాబు పాటిబండ్ల ప్రసాదు శీలం పుల్లయ్య మేకల లక్ష్మీనారాయణ, బండి ఎల్లయ్య చల్ల మల్లయ్య సోమనబోయిన మల్లికార్జునరావు చింతల వెంకయ్య అరవ లాల్ కృష్ణ, మరియు తదితర యాదవులు, ఇతర బీసీ ఎస్సీ ఎస్టీ కులాల వారు వందలాదిమందిగా భారీ ఎత్తున పాల్గొన్నారు

## ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ వాగు లో లెవెల్ బ్రిడ్జి పై నుండి వెళ్తున్న వరద నీరు..

యాదాద్రి భువనగిరి హైదరాబాద్లో కురిసిన భారీ వర్షానికి మూసీ పరువళ్లు తొక్కుతోంది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్, పోచంపల్లి,వలిగొండ మండలాల్లోని గ్రామాల మధ్య మూసీ వాగు ఉంది. చుట్టుపక్కల ఉన్న రైతులతోపాటు సమీప గ్రామ ప్రజలను అప్రమత్తం చేశారు జిల్లా అధికారులు. ఇప్పటికే రాచకొండ సిపి తో పాటుగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు ముంపు గ్రామాలను పరిశీలించారు..

వ్యవసాయ పనులపై వెళ్లే రైతులు ఎవరు మూసీ వాగును దాటవద్దని హెచ్చరించారు. సమీప గ్రామాల్లో ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు సంప్రదించాలని తెలిపారు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ చెప్పిన నేపథ్యంలో టోల్ ఫ్రీ నెంబర్ను

# కుమ్మరి సామాజిక వర్గం రాజకీయంగా ఎదగాలి


## మాజీ డిజిపి జుజ్జవరపు పూర్ణచంద్రరావు





**ఖమ్మం ప్రతినిధి (ప్రజాబలం)** ఖమ్మం కుమ్మరి సామాజిక వర్గం రాజకీయంగా ఎదగాలని మాజీ డిజిపి జుజ్జవరపు పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం రాయల్ వోక్ ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రాజకీయ చైతన్య సమావేశంలో పూర్ణచంద్రరావు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు 16 సార్లు ఎన్నిక నిర్వహించిన ఎమ్మెల్యేల కోటాలో జరిగిన వాస్తవ పరిస్థితులను సభలో వచ్చిన వారందరికీ కూలంకుషంగా విశదీకరించారు. కుమ్మరి కులంలో పుట్టి 1.4 శాతం జనాభా శాతం ప్రకారం ఉన్న మన తెలంగాణ రాష్ట్రంలో స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి నేటి వరకు కూడా అసెంబ్లీకి అడుగు పెట్టకపోవడం గురించి పూర్తిగా వివరించి రాజకీయంగా ఏ విధంగా ఎదగాలి అని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన బీసీ టైమ్స్ లీడర్ సంఘపు సూర్యారావు మాట్లాడుతూ సంఘంలో విద్య అనేది చాలా ముఖ్యమని విద్యతోటి అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని అన్ని విధాలుగా ఆలోచిస్తారని. తెలిపారు. ఈ సందర్భంగా మట్టి మనుషులు పత్రిక ఎడిటర్ మాట్లాడుతూ కుల సంఘ అభివృద్ధికి ఏ విధంగా పాటుపడాలి కులమంటే మట్టి కాదోయ్ కులం అంటే మనుషులోయ్ కులం రాజకీయంగా ఎదగాలంటే ఏ విధంగా చేయాలనేది పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ కుమ్మరి కులంలో పుట్టిన ప్రతి ఒక్కరూ విద్య పరంగా ఎదగాలని ప్రతిష్టాత్మకమైన ఐఐటి ఐఐఎం చదువుకునే కుమ్మరి కులస్తుల విద్యార్థిని విద్యార్థులకు ఏ ఆర్థిక సహాయం కావాలన్నా శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ చేయూతనిస్తుందని తెలియజేశారు. దరిపల్లి విద్యాసంస్థల్లో ఉచిత విద్యాబోధన మరియు భోజనవసతి సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ సభను ఉద్దేశించి మాట్లాడుతూ అందరి సలహాలు సూచనలు తోటి సొసైటీని బలోపితం చేసి ముందుకు తీసుకుని వెళ్తానని తెలిపారు. ఈ సందర్భంగా శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ రాష్ట్ర నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగుల రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజకీయ చైతన్యం కలిగి ఉండాలని ప్రతి ఒక్కరికి కూడా విద్యాబుద్ధులు నేర్పించాలని తద్వారా కుమ్మర కుల అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ సభ్యులను తెలంగాణ రాష్ట్ర మాజీ డిజిపి జుజ్జవరపు పూర్ణచంద్రరావు ప్రత్యేకంగా పేరుపేరునా అభినందించారు ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు దరిపల్లి విద్యాసంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగుల రాధాకృష్ణ కొత్తగూడెం జిల్లా నాయకులు బాడిశ శంకర్రావు మల్లెల రామనాథం అడ్వకేట్ ఓరుగంటి శేషగిరిరావు అడ్వకేట్ మామిడి హనుమంతరావు ఖమ్మం జిల్లా నాయకులు శనిగరం ఉపేందర్ శనిగారపు సత్యనారాయణ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ కార్యవర్గ సభ్యులు కార్యదర్శి విలాసాగారపు ప్రసాద్ ట్రెజరర్ కొలిచలం చిరంజీవి రాచర్ల రాజు అలాగే శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా ఉపాధ్యక్షులు కాంపాటి రమేష్ ప్రధాన కార్యదర్శి మొగలిచెర్ల వెంకటేశ్వర్లు ప్రచార కార్యదర్శి దరిపల్లి భాస్కర్ సంయుక్త కార్యదర్శి గుమ్మడేల్లి సైదారావు సమన్వయకర్త సర్వయ్య సలహాదారులు పోలూరి పరశు రాములు పోరల్ల కృష్ణ అధిక సంఖ్యలో కుమ్మరి కుల బంధువులు పాల్గొని సభను విజయవంతం చేశారు

# హత్యాయత్నం కేసులో నిందితులకు 05 సంవత్సరాల జైలు శిక్ష.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం),** హత్యాయత్నం కేసులో ఆరుగురు నిందితులకు 05 సంవత్సరాల జైలు శిక్ష,500/- రూపాయల జరిమానా విధిస్తూ అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజయ్ కుమార్ జాదవ్ గురువారం తీర్పు వెల్లడించినట్లు వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

చంద్రగిరి గ్రామానికి చెందిన ముత్త ఎల్లయ్య అతనికి కొడుకు శరత్ తేదీ:25-12-2020 రోజున తన పొలం దున్నుతుండగా తన భూమి పక్కన గల అదే గ్రామానికి చెందిన దేశవేని లింగయ్య, దేశవేని కనకరాజు, దేశవేని శ్రీనివాస్, దేశవేని కనకవ్వ, దేశవేని సరోజన, చొక్కల తిరుమల్లు భూమి విషయంలోని పాత గొడవలు మనసులో పెట్టుకొని దేశవేని లింగయ్య, కనకరాజు, శ్రీనివాస్, కనకవ్వ, సరోజన, తిరుమల్లు అనే వ్యక్తులు ఎల్లయ్య కొడుకు శరత్ పై దాడి చేయగా శరత్ తీవ్ర రక్తం గాయం కాగా చికిత్స నిమిత్తం సిరిసిల్ల ఆసుపత్రికి తరలించి, వేములవాడ పోలీస్ స్టేషన్లో ఎల్లయ్య ఫిర్యాదు చేయగా అప్పటి సీఐ వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితులను అరెస్టు చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయగా సి ఎం ఎస్.ఎస్ ఐ రవీంద్ర నాయుడు సి ఎం ఎస్ కానిస్టేబుల్ మధుసూదన్, కోర్టు కానిస్టేబుల్ సురేష్ లు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గౌరు రాజిరెడ్డి వాదించగా కేసు పూర్వాపరాలను పరిశీలించిన అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజయ్ కుమార్ జాదవ్ ఆరుగురు నిందితులకు 05 సంవత్సరాల జైలు శిక్ష,500/- రూపాయల జరిమానా విధించినట్లు వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్ తెలిపారు. పై కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి విచారణ అధికారులు సీఐ వెంకటేష్, ప్రస్తుత సిఐ వీరప్రసాద్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజిరెడ్డి, సి ఎం ఎస్ ఐ రవీంద్రనాయుడు, సీఎంఎస్ కానిస్టేబుల్ మధుసూదన్, కోర్టు కానిస్టేబుల్ సురేష్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## నగరంలో మంత్రి నారాయణ ఆకస్మిక పర్యటన

విజయవాడ మంత్రి నారాయణ విజయవాడ నగరంలో పలు ప్రాంతాల్లో పర్యటించారు. విద్యాధరపురం,బుడమేరు వంతెన,గాయత్రి నగర్ ప్రాంతాల్లో పరిస్థితినినీ పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ నగరంలో డ్రెయిన్లు ఆక్రమణలకు గురికావడం తో చాలా ప్రాంతాల్లో రోడ్లు జలమయం అయ్యాయి. ఆక్రమణలు తొలగించాలని ఇటీవలే కమిషనర్ కు ఆదేశాలిచ్చాను. వీఎంసి తీసుకున్న ముందస్తు చర్యలతో కొన్ని చోట్ల ఇబ్బందులు తప్పాయి. నీరు నిలిచిన ప్రాంతాల్లో మున్సిపల్ సిబ్బంది అత్యవసర చర్యలు చేపట్టారు. వర్షాలు తగ్గిన వెంటనే విజయవాడలో ఆక్రమణలు తొలగించి డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా అందుబాటులోకి తీసుకొస్తాం. వచ్చే వర్షా కాలం నాటికి నగర వాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని అన్నారు.

# బీడీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు అందేలా చర్యలు :: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

### నేషనల్ స్కాలర్ షిప్ స్కీమ్ క్రింద బీడి కార్మికుల పిల్లలకి అందించే ఉపకార వేతనాల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 14 (ప్రజాబలం ప్రతినిధి)**జిల్లాలోని బీడీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు అందేవిదంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నేషనల్ స్కాలర్ షిప్ స్కీమ్ క్రింద బీడియో కార్మికుల పిల్లలకి అందించే ఉపకార వేతనాల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, కేంద్ర కార్మిక శాఖ ద్వారా బీడీ కార్మికులు, లైమ్ స్టోన్ %ఁ% డోలో మైట్ ఖనిజాల కార్మికులు, మైకా మైనింగ్ కార్మికులు, ఐరన్ ఓర్ , క్రోమ్ ఓర్ మైనింగ్ కార్మికులు, సినీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.



సిరిసిల్ల జిల్లా పరిధిలో బీడీ కార్మికుల పిల్లలందరికీ ఉపకార వేతనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. 6 నెలల పాటు బీడీ కార్మికులుగా పని చేసిన వారు, వార్షిక ఆదాయం 1,20,000 లోపు ఉన్న వారు ఈ పథకానికి అర్హులుగా ఉంటారని అన్నారు.

నేషనల్ స్కాలర్ షిప్ క్రింద 1 నుంచి 4వ తరగతి చదివే పిల్లలకు వెయ్యి రూపాయలు, 5 నుంచి 8వ తరగతి చదివే పిల్లలకు 1500, 9 నుంచి 10వ తరగతి చదివే పిల్లలకు 2 వేల రూపాయలు, ఇంటర్ పిల్లలకు 3 వేల రూపాయలు, డిగ్రీ, పిజి డిప్లమా కోర్సుల చదివే పిల్లలకు 6 వేల రూపాయలు, ఐటిఐ పాలిటెక్నిక్ చదివే పిల్లలకు 8 వేల రూపాయలు, ప్రొఫెషనల్ డిగ్రీ కోర్సులు చేసే పిల్లలకు 25 వేల రూపాయల ఉపకార వేతనం అందుతుందని అన్నారు.

1 నుంచి 10వ తరగతీ వరకు చదివే విద్యార్థులు ఆగస్టు 31 లోపు,ఇంటర్ పై చదువు చదివి విద్యార్థులు అక్టోబర్ 31 లోపు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. జిల్లాలోని బీడీ కార్మికుల పిల్లలందరూ ప్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్ దరఖాస్తులు ఆగస్టు 31 లోపు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

అర్హత గల బీడీ కార్మికుల పిల్లలందరూ scholarships.gov.in , జాతీయ స్కాలర్షిప్ కోర్ట్ నందు దరఖాస్తుల సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో కేంద్ర ఉప సంక్షేమ కమిషనర్ సాగర్ ప్రధాన్ సీనియర్ మెడికల్ ఆఫీసర్లు కేంద్ర సంక్షేమ ఆసుపత్రి డా.మహేందేర్, డా.మధుకర్, డా.వెంకటేష్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ నజీర్ అహ్మద్ జిల్లా పంచాయతీ అధికారి షరీపుద్దీన్ అదనాపు డిఆర్డిఏ శ్రీనివాస్ ఎంపీడీవోలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆది.

### ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి.
### శరవేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు.
### వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం రోజున ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అర్హులైన 40 మంది లబ్ధిదారులకు 12 లక్షల 93 వేల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్ గా మారిందన్నారు. వైద్య ఆరోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల రూపాయల నుంచి పది లక్షల రూపాయలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధిని చాటుకున్నారు అని తెలిపారు.

మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా, ఎల్ఓసిల ద్వారా ఇప్పటివరకు 22 కోట్ల రూపాయల





పైచిలుకు మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు. పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గత ప్రభుత్వ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు 800 కోట్ల రూపాయల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కాంగ్రెస్ శ్రేణులు, లబ్ధిదారులు, లబ్ధిదారుల బంధువులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com